విశాలాంధ్ర నంద్యాల
www.visalaandhra.com
కర్నూలు,శుక్రవారం 19, ఏప్రిల్ 2024

పూర్వ విద్యార్థికి ఆర్థికసాయం

విశాలాంధ్ర-ఆళ్లగడ్డ : పట్టణంలోని వైపీపీఎం పాఠశాలలో 1985-87 బ్యాచ్ పూర్వ విద్యార్థులు గురువారం నడవలేని స్థితిలో ఉన్న పూర్వ విద్యార్థి యాకోబుకు రూ.3 వేలు ఆర్థిక సహాయం చేశారు. చిన్ననాటి కలయికలతో పూర్వ విద్యార్థులకు ఏదో విధంగా సహాయం చేయాలనుకున్నారు. గ్రూపు అడ్మిన్ అయినా ఎస్ఎండి రఫీభాష, జ్ఞానదేవమ్మలు గ్రూపులోని సభ్యులందరితో చర్చించి నెలనెలా తమ వంతు సహాయ సహకారాలు అందించాలని మిగతా సభ్యులను కోరారు. మూడవసారి యాకోబుకు వారి స్థితిగతులు తెలుసుకొని వారి ఇంటి దగ్గర పోయి సహాయము చేసినారు. ఆరునెలల కిందట ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేసుకొని ప్రతినెల ఒకరికి ఆర్థికసాయం చేయాలని దృఢ సంకల్పం నిర్వహించామన్నారు. కార్యక్రమంలో ఎస్ఎండి రఫీ భాష, ఫసివుల్లా ఖాద్రి, అల్లా బకాష్, మాదం రవి, గోపాలచారి, తదితరులు పాల్గొన్నారు.

21న ప్రవేశ పరీక్ష

విశాలాంధ్ర-ఉయ్యాలవాడ: ఈనెల 21న ఆదివారం స్థానిక మోడల్‌స్కూల్‌లో 2024-25 విద్యా సంవత్సరానికి సంబంధించి ఆరోతరగతిలో ప్రవేశం కోసం ప్రవేశ పరీక్ష నిర్వహించినట్లు ప్రిన్సిపల్ శ్రీనివాసులు రెడ్డి గురువారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలలో 100 సీట్లు ఖాళీగా ఉండగా 125 మంది విద్యార్థులు అంతర్జాలంలో దరఖాస్తులు చేసుకున్నారన్నారు. పరీక్ష కేంద్రానికి ఉదయం 9 గంటలకు చేరుకోవాలని సూచించారు. ప్రవేశ పరీక్ష 5వ తరగతి స్థాయిలో తెలుగు, ఇంగ్లీష్ మాధ్యమాలలో పరీక్ష ఉంటుందన్నారు.

ప్రారంభమైన వరి కోతలు

విశాలాంధ్ర-అవుకు: అవుకు జలాశయం ఆయకట్టు రైతులు రబీ సీజన్లో సాగుచేసిన వరి కోతలు జోరుగా ప్రారంభమయ్యాయి. ఖరీఫ్‌సీజన్లో ఆశాజనకంగా దిగుబడి సాధించిన రైతులు తీవ్ర వర్షాభావ పరిస్థితుల మధ్య రైతన్న ఎన్నో ఆశలతో రబీ ని సాగు చేశాడు. సాధారణ వాతావరణ పరిస్థితులలో రబీ సీజన్లో 5400 ఎకరాలు సాగు చేయాల్సిన రైతన్న జలాశయంలో నీరు లేకపోవడం, తీవ్ర వర్షాభావ పరిస్థితుల మధ్య కేవలం 2700 ఎకరాలు మాత్రమే వరి పంటను సాగు చేశారు. పంట సకాలంలో చేతికి రావడమే కాక దిగుబడి కూడా ఆశాజనకంగా ఉండడంతో నూతన ఉత్సాహంతో రైతన్నలు వరి కోతల ప్రారంభించారు. ఒక ఎకరాకు గరిష్టంగా 40 బస్తాల దిగుబడి వస్తోందని రైతన్నల పేర్కొంటున్నారు. గిట్టుబాటు ధర కూడా ఆశాజనకంగా ఉండడంతో ఒక ఎకరా బస్తా 1600 నుండి 1700 మధ్యన నడుస్తుందని రైతుల పేర్కొంటున్నారు. ఎకరా పశుగ్రాసం కూడా 3500 నుండి 4000 పలుకుతుందని అనంతపురం నుండి రైతులు పెద్ద ఎత్తున ఈ ప్రాంతానికి రావడంతో పశుగ్రాసానికి మరింత డిమాండ్ పెరిగిందని రైతుల పేర్కొంటున్నారు. ఏది ఏమైనా గత ఏడాది అధిక వర్షాలతో తీవ్రంగా నష్టపోయిన రైతన్న ప్రస్తుతం ఖరీఫ్ మరియు రబీ సీజన్లో అధిక దిగుబడి రావడంతో పాటు గిట్టుబాటు ధర కూడా లాభసాటిగా ఉండడంతో రైతన్నలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

అభివృద్ధి ప్రణాళిక పై సమీక్ష

విశాలాంధ్ర-ఉయ్యాలవాడ: స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో గురువారం గ్రామ పంచాయతీల అభివృద్ధి ప్రణాళికపై పంచాయతీ కార్యదర్శులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. జిల్లా పంచాయతీ రిసోర్స్ పర్సన్ దస్తగిరి భాష మాట్లాడుతూ 2024 -25 ఆర్థిక సంవత్సరానికి వచ్చే నిధులు నిర్వహణపై ప్రణాళికా బద్ధంగా వ్యవహరించాలని సూచించారు. గ్రామ పంచాయతీ 15వ ఆర్థిక సంఘం, జల జీవన్ మిషన్, స్వచ్ఛభారత్, ఉపాధి హామీ, జాతీయ ఆరోగ్య మిషన్ నిధులు పంచాయతీలకు మంజూరు అవుతాయని వివరించారు. ఈ నిధుల వ్యయంపై గ్రామ సర్పంచుల ఆధ్వర్యంలో సచివాలయంలో వార్డు మెంబర్లతో సమావేశం నిర్వహించి అత్యవసర పనులకు నిధులు ఖర్చులు చేయాలని కార్యదర్శులను కోరారు. ఈ కార్యక్రమంలో రిసోర్స్ పర్సన్ శేషన్న, బాలాంజనేయులు, యశ్వంత్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

సిద్ధార్థరెడ్డి సమక్షంలో టీడీపీ నాయకులు చేరిక

విశాలాంధ్ర-నందికొట్కూరు: స్థానిక వాల్మీకి నగర్ నందు వైసీపీ పట్టణ అధ్యక్షులు మన్సూర్ ఆధ్వర్యంలో తెలుగు దేశం పార్టీ నాయకులు బర గొడ్ల బాబు మరియు 100 మంది కుటుంబ సభ్యులు గురువారం ఏపీ షాప్ చైర్మన్ బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి సమక్షంలో వైసీపీలో చేరారు. వీరందరికీ ఆయన వైసీపీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈసందర్భంగా పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ జగనన్న చేసిన సంక్షేమం, అభివృద్ధి ని చూసి వైసీపీలో చేరినట్లు తెలిపారు. బైరెడ్డి సిద్ధార్థరెడ్డి నాయకత్వంలో వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ దార సుధీర్ గెలుపునకు కృషి చేస్తామన్నారు.

వైసీపీ డ్రామాలు ప్రజలు నమ్మరు- భూమా

విశాలాంధ్ర-చాగలమర్రి: వైసీపీ వారి డ్రామాలను ప్రజలు నమ్మే స్థితిలో లేరని నియోజకవర్గ టీడీపీ నాయకులు భూమా జగత్ విఖ్యాత్ రెడ్డి,భార్గవరామ్‌లు తెలిపారు.గురువారం మండలంలోని ముత్యాలపాడులో మాజీఎంపీపీ మస్తాన్, మాజీ సర్పంచ్ స్వప్న, చిన్న దస్తగిరి, జింకల బాబు,ఖాధర్ వలి, ప్రభాకర్, మాబు సేన్,పౌలు,కిరణ్,దావీద్,చిన్న మస్తాన్‌లతో పాటు మరో 50 కుటుంబాలు వైసీపీని వీడి టీడీపీలోకి చేరాయి.వీరికి టిడిపి కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు.అనంతరం వారు మాట్లాడుతూ వైసీపీ నాయకులు కనిపించని రాయితో దాడి జరిగిందని సానుభూతి పొందాలని ప్రయత్నించి ఓట్లు పొందాలను కోవడం సిగ్గుచేటన్నారు. టీడీపీ అధికారంలోకి వస్తేనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుంద న్నారు. కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర మైనారిటీ సెల్ ఉపాధ్యక్షులు అన్సర్‌బాషా, మండల కన్వీనర్ లాయర్ నరసింహారెడ్డి, టీఎన్‌టీయూసీ రాష్ట్ర కార్యదర్శి గుత్తి నర్సింహులు, నాయకులు సల్లా నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

వైసీపీకి భారీ మెజారిటీ అందించాలి



విశాలాంధ్ర-ఉయ్యాలవాడ: మే 13వ తేదీన జరిగే సార్వత్రిక ఎన్నికల్లో వైసీపీ నుండి పోటీ చేస్తున్న ఎంపీ పోచా బ్రహ్మానందరెడ్డి, ఎమ్మెల్యే గంగుల బ్రిజేంద్రారెడ్డిలకు గతంలో కంటే భారీ మెజారిటీ మండలం నుండి అందించాలని రాష్ట్ర జలవనరుల శాఖ ప్రభుత్వ సలహాదారులు గంగుల ప్రభాకర్‌రెడ్డి కోరారు. గురువారం మండలంలోని కాకరవాడ, బోడెమ్మనూరు గ్రామాల్లో కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మళ్లీ వైయస్ జగన్ మోహన్ రెడ్డిని సీఎంగా చేసుకుంటేనే పేద ప్రజల బతుకులు మారుతాయన్నారు. గెలుపు కోసం ప్రతి ఒక్కరూ శక్తివంచన లేకుండా కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో ఐడీసీ చైర్మన్ గిరిజారెడ్డి, సింగిల్ విండో చైర్మన్ పోచ వెంకటరెడ్డి, మాజీ గ్రామ సర్పంచు భాస్కర్‌రెడ్డి, ఉపసర్పంచు పార్థసారధిరెడ్డి, నాయకులు బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి, మల్లారెడ్డి, అధిక సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పాములపాడు తహసీల్దారుగా వెంకటరమణ

విశాలాంధ్ర-పాములపాడు : పాములపాడు నూతన తహసీల్దారుగా వెంకటరమణ గురువారం బాధ్యతలు చేపట్టారు. సార్వత్రిక ఎన్నికల సందర్భంగా ఫిబ్రవరి నెలలో జరిగిన బదిలీల్లో భాగంగా పాములపాడు తహసీల్దారుగా పనిచేస్తున్న రత్న రాధిక అనంతపురం జిల్లాకు వెళ్లారు. డిప్యూటీ తహసీల్దారుగా పని చేస్తున్న పటాన్ బాబుకు ఫుల్ అడిషనల్ ఇన్చార్జిగా పని చేశారు. అయితే ఎన్నికల సందర్భంగా విజయవాడ ఎండోమెంట్ నుండి నూతన తహసీల్దారుగా వెంకటరమణ గురువారం బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అందరి సహకారంతో ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించేందుకు కృషి చేస్తానన్నారు.

రాష్ట్ర ప్రజలను మోసం చేసే కూటమిని ఓడించండి-సీపీఐ

విశాలాంధ్ర-డోన్: రాష్ట్ర ప్రజలను మోసం చేసిన బిజెపి, వైఎస్ఆర్ కాంగ్రెస్, టీడీపీ పార్టీలో ఓడించండని సీపీఐ రాష్ట్ర కార్యవర్గసభ్యులు కె.రామాంజనేయులు కోరారు. గురువారం స్థానిక నక్కి రామన్న భవనంలో సీపీఐ డోన్ మండల జనరల్ బాడీ సమావేశం నిర్వహించారు. సమావేశ అధ్యక్షులు పట్టణ కార్యదర్శి నారాయణ అధ్యక్షత నిర్వహించారు. ఈ సమావేశానికి సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కే.రామాంజనేయులు, సీపీఐ నంద్యాల జిల్లా కార్యదర్శి ఎన్.రంగనాయుడులు హాజరయ్యారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఈ దేశాన్ని పరిపాలిస్తున్న బిజెపి ప్రభుత్వం రాష్ట్రానికి ప్రత్యేక హెూదా, ప్రత్యేక ప్యాకేజీ ఇస్తామని మాట చెప్పి మాట తప్పారన్నారు.అధికారంలోకి వస్తే ఆంధ్ర రాష్ట్రానికి ప్రత్యేక హెూదా ప్రత్యేక ప్యాకేజీ ఇస్తామని ప్రతిపక్షంలో ఉన్నప్పుడు అనేక వాగ్దానం చేసి అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రత్యేక హెూదా లేదని,ప్రత్యేక ప్యాకేజీ ఊసే లేదన్నారు.వైసీపీ అధికారం అధికారంలోకి వస్తే బిజెపి ప్రభుత్వాన్ని మెడలు వంచి ఈ రాష్ట్రానికి ప్రత్యేకహెూదా, ప్రత్యేకప్యాకేజి ఇవ్వలేదన్నారు.అవకాశం ఇస్తే ప్రధాన నరేంద్ర మోడీ ఊడిగం చేస్తున్నారు తప్ప దేశంలోనే ప్రభుత్వ రంగ సంస్థలన్నీ కార్పొరేట్ వ్యక్తులకు కట్టబెడతా ఉన్నారని మండిపడ్డారు.ప్రభుత్వ రంగ సంస్థలన్నీ కాపాడాలని బిజెపి ప్రభుత్వాన్ని గద్దె దింపాలని, దేశంలోనే ముస్లింలకు మైనార్టీలకు దళితులకు నిరంతరం దాడులు జరుగుతున్నాయని వారు ఆగ్రవ్యక్తం చేశారు. ఇండియాకూటమి అభ్యర్థులని గెలిపించాలని వారు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు 16 వ వార్డు కౌన్సిలర్ వి.సుంకయ్య,సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కె.రాధాకృష్ణ,గిరిజన సమైక్య జిల్లా ప్రధాన కార్యదర్శి మోట రాముడు, సీపీఐ మండల కార్యదర్శి పులిశేఖర్,సీపీఐ మండల సహాయ కార్యదర్శి వరదరాజులు, నాయకులు గౌండబాష, షమీంబేగం, లక్ష్మీదేవమ్మ, సీపీఐ సీనియర్ నాయకులు ఓబులాపురం, వెంకట్రాముడు, రామకృష్ణలు పాల్గొన్నారు.

జాబ్ మేళాలో 63 మంది ఎంపిక

విశాలాంధ్ర - ఆళ్లగడ్డ : పట్టణంలోని కెవి సుబ్బారెడ్డి డిగ్రీ కళాశాలలో గురువారం అల్‌సెక్ కంపెనీ వారు జాబ్ మేళ నిర్వహించారు. ఈ జాబ్ మేళాకు 197 మంది నిరుద్యోగులు హాజరుకాగా అందులో 63 మంది నిరుద్యోగులు ఎంపిక కావడం జరిగింది.

ఈ కార్యక్రమంలోకె.వి.సుబ్బారెడ్డి కళాశాల ప్రిన్సిపల్ శ్రీనాథ్‌రెడ్డి, డైరెక్టర్ శ్రీనివాసరెడ్డి, దేశ్ పాండే ఎడ్యుకేషనల్ ట్రస్ట్ సిబ్బంది పాల్గొన్నారు.

చివరి వరకు ఎరజ్రెండాతోనే...!

విశాలాంధ్ర-డోన్ : చివరి వరకు సీపీఐ పార్టీలోనే కొనసాగుతానని ఓబులాపురం సీపీఐ గ్రామ శాఖ కార్యదర్శి జి.ఓబులేసు స్పష్టం చేశారు. డోన్ పట్టణంలోని సీపీఐ కార్యాలయంలో సీపీఐ నంద్యాల జిల్లా కార్యదర్శి ఎన్. రంగనాయుడుతో కలిసి కండువా కప్పుకున్నారు. ఈ సందర్భంగా ఓబులేశు మాట్లాడుతూ తను గత కొన్ని సంవత్సరాలుగా సీపీఐ పార్టీలో పని చేస్తున్నానన్నారు.ప్రస్తుతం సీపీఐ గ్రామ కార్యదర్శిగా కొనసాగుతున్నట్లు తెలిపారు. అయితే గత రెండు రోజుల క్రితండోన్ టీడీపీ అభ్యర్థికోట్ల సూర్యప్రకాశ్ రెడ్డిని కలవడానికి వెళ్తే అక్కడి టీడీపీ నాయకులు కండువా కప్పారన్నారు. అయితే తను చివరి వరకు సీపీఐ పార్టీలోని కొనసాగుతానని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కె. రాధాకృష్ణ, కౌన్సిలర్ పి. సుంకయ్య,సీపీఐ మండల కార్యదర్శి ఎస్. పులిశేఖర్, నాయకులు గౌండ బాష, అబ్బాస్,సుధాకర్, కొండయ్య తదితరులు పాల్గొన్నారు.

శ్రీశైలం నియోజకవర్గంలో టీడీపీ గెలుపు ఖాయం -టీడీపీ అభ్యర్థి బుడ్డా

విశాలాంధ్ర-ఆత్మకూరు టౌన్: శ్రీశైలం నియోజకవర్గంలో తెలుగుదేశం గెలుపు ఖాయమని ఆపార్టీ అభ్యర్థి ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర రెడ్డి పేర్కొన్నారు. గురువారం టీడీపీ శ్రీశైలం నియోజకవర్గం అభ్యర్థిగా ఆయన స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో ఎన్నికల రిటర్నింగ్ అధికారికి నామినేషన్ పత్రాలు అందజేశారు.అనంతరం బహిరంగసభలో ఆయన మాట్లాడుతూ చంద్రబాబుతోనే రాష్ట్రాభివృద్ధి చెందుతుందన్నారు. ఈ ఎన్నికల్లో అత్యధిక మెజార్టీతో ప్రజలందరూ టీడీపీని ఆదరించి గెలిపించాలని కోరారు.సీఎం జగన్మోహన్‌రెడ్డి పాలన పట్ల ప్రజలందరూ విసుకు చెందరన్నారు. నవరత్న సంక్షేమ పథకాల పేరుతో ప్రజలందరినీ వైసీపీ ప్రభుత్వం మోసం చేసిందని, ఈఎన్నికల్లో ప్రజలు వైసీపీ ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెబుతారని తెలిపారు. రాష్ట్రంలోని ప్రజలందరికీ సంక్షేమ పథకాలు అందాలన్నా, రాష్ట్రం సుభిక్షంగా అభివృద్ధి చెందాలన్నా టీడీపీ ప్రభుత్వం అధికారంలోకి రావాలని, ప్రజలందరూ అత్యధిక మెజార్టీతో టీడీపీ ప్రభుత్వాన్ని గెలిపించాలని ఆయన కోరారు. ఈకార్యక్రమంలో టీడీపీ ఎంపీ అభ్యర్థి శబరి, మాజీమంత్రి ఏరాసు ప్రతాపరెడ్డి, టీడీపీ సీనియర్ నాయకులు గోవిందరెడ్డి, టీడీపీ నాయకులు వేణుగోపాల్, అబ్దుల్లాపురం భాష, నాగూర్ ఖాన్, నియోజకవర్గంలోని నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

జన ప్రభంజనంతో శిల్పా నామినేషన్ -భారీ మెజార్టీతో రెండోసారి అధికారంలోకి వైసీపీనే..!

విశాలాంధ్ర-ఆత్మకూరుటౌన్: శ్రీశైలం నియోజకవర్గం వైసీపీ అభ్యర్థిగా ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి జన ప్రభంజనంతో గురువారం పట్టణంలో భారీ బహిరంగ సభ ర్యాలీ నిర్వహించి తహసీల్దార్ కార్యాలయంలో ఎన్నికల రిటర్నింగ్ అధికారికినామినేషన్ పత్రాలుఅందజేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో వెసీపీ అభ్యర్థి ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి, ఎంపీ అభ్యర్థి పోచా బ్రాహ్మానంద రెడ్డి, నంద్యాల ఎమ్మెల్యే శిల్పారవి, వైసీపీ రాష్ట్ర ప్రధానకార్యదర్శి బుడ్డా శేషా రెడ్డిలు మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన నవరత్న సంక్షేమ పథకాలను ప్రజలందరూ ఆదరించి తిరిగి భారీమెజార్టీతో వైసీపీ ప్రభుత్వాన్ని అధికారంలోకి ప్రజలందరూ తీసుకొస్తారన్నారు. నియోజకవర్గంలోని వైసీపీ నాయకులు కార్యకర్తలు అభిమానులు ప్రజలు భారీఎత్తున నామినేషన్ కు తరలి రావడం శుభ పరిణామం అన్నారు. ఈ జన సంద్రోహంతోనే ప్రతిపక్షాల నాయకుల గుండెల్లో గుబులు సృష్టిస్తుందన్నారు. అబద్ధాల హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చి ప్రజలను విస్మరించిన పార్టీలకు గతంలో ప్రజలు బుద్ధి చెప్పారని మళ్ళీ ఇప్పుడు అదే పరిస్థితి కొనసాగుతుందన్నారు. రాష్ట్ర ప్రజలందరికీ మరింత సంక్షేమ పథకాలు అందాలన్నా, రాష్ట్ర అభివృద్ధి మరింత చెందాలన్నా వైసీపీ ప్రభుత్వాన్ని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు భారీఎత్తున పాల్గొన్నారు.

ఇండియా కూటమి అభ్యర్థి గౌస్ దేశాయిని గెలిపించుకుందాం..!

విశాలాంధ్ర-పాణ్యం: రాష్ట్రానికి అన్యాయం చేసిన బిజెపిని దానికి తొత్తులుగా మారిన వైసీపీ-టీడీపీ పార్టీలను ఓడించి, ఇండియా కూటమి పాణ్యం సీపీఎం అభ్యర్థి గౌస్ దేశాయిని గెలిపిదామని ఆ పార్టీ రాష్ట్రకమిటీ సభ్యులు ప్రభాకర్‌రెడ్డి పిలుపు ఇచ్చారు.ఇండియా కూటమి అభ్యర్థిని గెలిపించాలని కోరుతూ పాణ్యం మండల కేంద్రంలో సిపిఎం పార్టీ కార్యా లయంలో ముఖ్య కార్యకర్తలతో విద్యార్థి సంఘం నాయ కులు ప్రతాప్ అధ్యక్షతన జనరల్ బాడీ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ప్రభాకర్‌రెడ్డి, కూటమి పాణ్యం అభ్యర్థి గౌస్‌దేశాయ్, సిపిఎం జిల్లా నాయకులు రమేష్ కుమార్, నాగరాజు కార్యవర్గ సభ్యులు మద్దులు, కేఎండి గౌస్, రైతు సంఘం జిల్లా నాయకులు రాజశేఖర్, సుబ్బరాయుడు, వ్య.కా.స. జిల్లా నాయకులు సుధాకర్‌లు పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో మతోన్మాదాన్ని రెచ్చగొడుతూ,కార్పొరేట్లకు ప్రభుత్వ సంస్థలను కారుచౌకగా అమ్ముతూ, రాష్ట్రానికి ప్రత్యేక హెూదా విభజన హామీలు అమలు చేయకుండా మోసం చేసిన బిజెపికి ప్రత్యక్షంగా పరోక్షంగా మద్దతు తెలుపుతున్న వైసీపీ-టీడీపీ పార్టీలను ఓడించాలన్నారు. దేశ ప్రజల అభివృద్ధి కోసం నిరంతరం పనిచేస్తున్న కూటమిని గెలిపించాలని వారు కోరారు. పాణ్యం నియోజకవర్గంలో వైసీపీ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత దాడులు, దౌర్జన్యాలు, దుర్మార్గాలు, భూకబ్జాలు విపరీతంగ పెరిగిపోయాయని ఆరోపించారు.

అభ్యర్థులకు చుక్కలు చూపిస్తున్న చోటా నాయకులు-కలవర పడుతున్న ప్రధాన పార్టీలు

విశాలాంధ్ర-నంద్యాల రూరల్ : నంద్యాల పట్టణంతోపాటు నియోజకవర్గంలోని ఆయా గ్రామాలకు చెందిన చోట నాయకులు అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికలు సమీపిస్తుండడంతో బరిలోనున్న అభ్యర్థులకు రోజురోజుకు చుక్కలు చూపిస్తున్నారు.ముఖ్యంగా అధికారంలోని వైసీపీకి చెందిన శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డికి,ప్రతిపక్షంలో నున్న టీడీపీ అభ్యర్థి అయిన ఎన్ఎండి ఫరుక్‌లకు వార్డుల్లో, ఆయా గ్రామాల్లో చోటా నాయకులుగా చలామణి అవుతున్న కొందరు వ్యక్తులు ఉదయం ఒక పార్టీలో చేరి,సాయంకాలం మరొక పార్టీలో చేరడం పోటీలో ఉన్న అభ్యర్థుల సమక్షంలో ఆయా పార్టీలకు చెందిన కండువాలు కప్పుకుంటున్నారు.దీంతో పోటీలోని అభ్యర్థులు శిల్పా రవిచంద్ర కిషోర్‌రెడ్డి, ఎన్ఎండి ఫరూక్‌లు కలవరపడుతున్నారు. కాగా ఎవరు ఏ పార్టీలో చేరుతున్నారో అర్థం కాని పరిస్థితి దాపురించిందని అలాగే చోటా నాయకులు పొద్దుపొడిస్తే ఒక పార్టీ, పొద్దు కుంకితే ఒకపార్టీలో చేరుతున్నడంతో చివరి వరకు మా పార్టీలో ఉంటారో లేదో నన్ను అనుమానంతో ఎన్నికల బరిలో ఉన్న అభ్యర్థులు ఆందోళన చెందుతున్నట్లు తెలుస్తుంది.ఏ నాయకుడు మా పార్టీకి అనుకూలంగా ఉన్నారో ఏ నాయకుడు లేడో తెలియని పరిస్థితి కొనసాగుతుందని ఆలోచనలో పడ్డారు. కొందరు చోటా నాయకులు ఉదయంఒకపార్టీలో మధ్యాహ్నం మరో పార్టీలో చేరి పూటకోపార్టీ మారుతు తమసత్తా ఏంటో చూపిస్తామన్నట్లు వ్యవహరిస్తున్నారు. వైసీపీకి తెలుగుదేశం పార్టీకి ప్రధానమైన ఎన్నికలు కా వడంతో బరిలోని అభ్యర్థులు తమ అనుచరవర్గంతో కలసి కార్యకర్తలతో ఇంటింటికి తిరుగుతూ ప్రచారంలో దూసుకుపోతున్నారు. అయితే చోటా నాయకులు అనుసరిస్తున్న విధానం, వారి పరివర్తనతో పార్టీలకు చెందిన కార్యకర్తలు ఆందోళన చెందుతున్నారు. ముఖ్యంగా నంద్యాల పట్టణంతోపాటు నియోజకవర్గంలోనీ గ్రామాల ప్రజలు చోటా నాయకుల తీరువల్ల ఏ పార్టీకి మద్దతు ఇవ్వాలో ఆలోచనలో పడ్డట్లు బహిరంగంగా చర్చించుకుంటున్నారు.ముఖ్యంగా చోటా నాయకులు పదిమంది పరిచయస్తులను వెంట పెట్టుకుని తిరుగుతూ, కింద పైన తెల్ల దుస్తులు ధరించి ఆయా పార్టీలకు చెందిన ప్రధాన పార్టీల నేతల దగ్గర మేకపోతు గంభీరం ప్రదర్శించడం ప్రతి ఎన్నికల్లో వీరికి అలవాటైందని నియోజకవర్గ ప్రజలు విమర్శిస్తున్నారు. మే 13వ తేదీన ఎన్నికలు జరుగుతుండడంతో చోటా నాయకులకు పండుగ వాతావరణం తలపిస్తున్నట్లు ఉందని ఓటర్లు చర్చించుకోవడం కొసమెరుపు.

నీ జమీందారి పోకడలు డోన్ ప్రజలు తెలుసుకున్నారు

విశాలాంధ్ర-డోన్: మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి జమీందారీ పోకడలు నియోజకవర్గ ప్రజలకు నచ్చడం లేదని ఆయనను ఓడించడానికి జనం సిద్ధంగా ఉన్నారని టీడీపీ రాష్ట్ర కార్యదర్శి వలసల రామకృష్ణ, మండల కన్వీనర్ శ్రీనివాస్ యాదవ్, ఎస్సీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి గంధం శ్రీనివాసులు, నియోజకవర్గ ఎన్‌డిఏ కన్వీనర్ మహరాజ్, జనసేన నాయకులు అలా మోహన్‌రెడ్డి పేర్కొన్నారు. గురువారం టీడీపీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఒక్కసారి మంత్రి అయితేనే బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డికి గర్వం తారాస్థాయికి చేరుకుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రిగా, కేంద్ర మంత్రులుగా ఎమ్మెల్యే, ఎంపిలుగా సేవలందించిన కుటుంబం మాత్రం సామాన్య ప్రజలుగా అందరిలో కలిసిపోతారని తెలిపారు. వారిని పట్టుకొని నోటికొచ్చి నట్లు మాట్లాడతావా బుగ్గనా అంటూ తీవ్రంగా మండిపడ్డారు. డోన్‌లో సామాన్య ప్రజలకు ఉపయోగపడిన అభివృద్ధి అంటే అది కోట్ల, కెయి కుటుంబాలతో సాధ్యమైందన్నారు. వారి చేసిన అభివృద్ధితో నీవు చెప్పున్న అభివృద్ధి ఏపాటిదని ప్రశ్నించారు. లద్దగిరికి రోడ్డు లేదని అంటున్న బుగ్గన మంత్రిగానే కాదు ఎమ్మెల్యే పదవికి కూడా అనర్హుడని మండిపడ్డారు. ఒక్కసారి ఆఊరికి పోయిచూసి వస్తే తెలుస్తుందని సూచించారు. కోట్ల, కెయి కుటుంబాలు ఫ్యాక్షనిస్టులు కాదని బుగ్గననే అసలైన ఫ్యాక్షనిస్టు అని అభివర్ణించారు. కోట్ల, కెయి కుటుంబాలతో ఎవరూ నష్టపోలేదని తెలిపారు.ఆకుటుంబాలు రాజకీయంగా, అభివృద్ధి చెందడంలో పోటీ పడ్డారని పేర్కొన్నారు.ఎన్నికల్లో బుగ్గనను ఇంటికి పంపడానికి సిద్ధంగా ఉన్నామన్నారు.ఈ సమావేశంలో జిల్లా టీడీపీ ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి జి రామన్న, డోన్ మండల మైనారిటీ నాయకులు మహ్మద్ రఫీ తదితరులు పాల్గొన్నారు.

నామినేషన్ కు ముందు బుడ్డా పూజలు

విశాలాంధ్ర-వెలుగోడు : తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బుడ్డా రాజశేఖర రెడ్డి శ్రీశైలం నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా గురువారం మధ్యాహ్నం 2 గంటలకు నామినేషన్ వేసే ముందు వివిధ దేవాలయాల్లో పూజలు చేసి, వేద పండితుల ఆశీస్సులు తీసుకుని నామినేషన్ వేశారు.వెలుగోడు మండలం వేల్పనూరు నుంచి నాయకులు, కార్యకర్తలతో భారీగా తరలిన బుడ్డా నల్లకాల్వ లక్ష్మీ నరసింహస్వామి, ఆత్మకూరులోని చక్రంహెూటల్ ఎదురుగా ఉన్న అయ్యప్పస్వామి గుళ్లలో ప్రత్యేక పూజలు నిర్వహించి, వేద పండితుల ఆశీర్వాదాలు తీసుకుని, శుభసమయాన నామినేషన్ పత్రాలపై సంతకం చేశారు.

రామచంద్రపురంలో టీడీపీకి షాక్

విశాలాంధ్ర-ఆళ్లగడ్డ : ఆళ్లగడ్డ నియోజకవర్గం దొర్నిపాడు మండలం రామచంద్రపురంలో టీడీపీకి షాక్ తగిలింది. గ్రామానికి చెందిన చౌడయ్య, ప్రసాద్, మాజీ ఎంపీటీసీ నేతి బలరామ్, మాజీ సర్పంచు సాయమ్మ, వెంకట గోపాల్, సుబ్బయ్య మరియు 75 కుటుంబాలు టీడీపీని వీడి వైసీపీలో చేరారు. వీరికి జలవనరుల శాఖ సలహాదారులు గంగుల ప్రభాకర్‌రెడ్డి, సుదర్శన్‌రెడ్డి, భూమా కిషోర్ రెడ్డి తదితరులు వైసీపీ పార్టీ కండువా కప్పి సాదరంగా వెసీపీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షులు భూమా చెంచిరెడ్డి, ప్రముఖ కాంట్రాక్టర్ పివిఎస్ఆర్ శివరామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

టీడీపీని వీడి వైసీపీలో చేరిక : దొర్నిపాడు మండలం క్రిష్టిపాడులో జిలాని భాష, హుస్సేన్‌వలి, ఇమామ్ హుస్సేన్, మహ్మద్ హుస్సేన్, హుస్సేన్‌భాష, పెద్ద నరసయ్య, ఇమాముషీన్, జాకిర్, సునీల్ వారి అనుచర వర్గం 20 కుటుంబాలు టీడీపీ పార్టీని వీడి వైసీపీలో చేరారు. వీరికి గంగుల అవంతికరెడ్డి పార్టీ కండువా కప్పి సాధారణంగా పార్టీలోకి ఆహ్వానించారు.

నూతన భవనాలు ప్రారంభోత్సవం

విశాలాంధ్ర-నందికొట్కూరు : స్థానిక ప్రభుత్వ డిగ్రీకళాశాలలో నూతన గ్రంథాలయం, సమావేశ భవనాలను గురువారం రాయలసీమ విశ్వవిద్యాలయ ఉపకులపతి ప్రొఫెసర్ సుధీర్ ప్రేమ్ కుమార్, శ్రీరామ థియేటర్ యజమాని రామిరెడ్డిలు లాంఛనంగా ప్రారంభించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ కళాశాల ప్రాంగ ణంలో రూసా నిధులతో నిర్మించిన నూతన లైబ్రరీ ,సెమినార్ హాల్ ప్రారంభోత్సవ కార్యక్రమం చాలా సంతోషదాయక విషయమన్నారు. గౌరవ అతిథులుగా కళాశాల సీపీడీసీ సభ్యులు మాబుసాహెబ్, శ్రీరామకృష్ణ థియేటర్ల యజమాని రామిరెడ్డి, బ్రా హ్మణకొట్కూరు సర్వోత్తమ్‌రెడ్డి, కుమార్‌గౌడ్, చిట్టిబాబు హాజరై కళాశాల అభివృద్ధికి తమ వంతు సాయం ఎల్లప్పుడూ ఉంటుందని తెలిపారు. నూతన సమావేశ భవ నానికి రామిరెడ్డి 100 కుర్చీలు తన సొంత డబ్బుతో విద్యార్థులు కూర్చుని చదువుకోవడానికి సౌకర్యార్థకంగా సమకూర్చారు. వారి దానగుణానికి కళాశాల ప్రిన్సిపాల్ డా.సునీత కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

పార్లమెంటుకు రెండు.. అసెంబ్లీకి మూడు నామినేషన్లు

విశాలాంధ్ర-నంద్యాల : నంద్యాలలో మొదటి రోజు పార్లమెంటుకు రెండు, అసెంబ్లీకి మూడు నామినేషన్లు దాఖలయినట్లు ఎన్నికల అధికారులు తెలిపారు. నంద్యాల ఎంపీ స్థానానికి ఎస్డిపిఐ అభ్యర్థిగా హాఫిజ్ అతావుల్లాఖాన్ అలాగే బహుజన సమాజ్ పార్టీ అభ్యర్థిగా చిన్న మౌలాలి నామినేషన్లను జిల్లా కలెక్టర్‌కు సమర్పించారు. అలాగే నంద్యాల అసెంబ్లీకి విష్ణువర్ధన్‌రెడ్డి, శ్రావణ్ కుమార్‌లు స్వతంత్ర అభ్యర్థులుగా, ఫాజిల్ దేశాయ్ ఎస్డీపీఐ అభ్యర్థిగా నామినేషన్లు రిటర్నింగ్ అధికారులకు అందజేశారు.

54 మంది వాలంటీర్లు రాజీనామా

విశాలాంధ్ర- కోవెలకుంట్ల: మండల కేంద్రమైన కోవెలకుంట్లలో గురువారం ఎంపీడీవో కార్యాలయంలో 54 మంది వాలంటీర్లు రాజీనామా చేశారు. కోవెలకుంట్లలో 34 బిజినవేములలో 12 రేవనూరులో 8 మొత్తం 54 మంది వాలంటీర్లు తమ వ్యక్తిగత కారణాల వలన తాము వాలంటీర్లు విధుల నుంచి వైదొలుగున్నట్లు రాజీనామా లేఖను రాసి ఎంపీడీవో సయ్యద్ ఉన్నిసా అందజేశారు .

రానున్నది జనసేన- టీడీపీ-బిజెపి కూటమి ప్రభుత్వమే

విశాలాంధ్ర-ఆళ్లగడ్డ: రాష్ట్రంలో రానున్నది జనసేన-టీడీపీ-బీజేపీ కూటమి ప్రభుత్వమేనని ఆళ్లగడ్డ టీడీపీ అభ్యర్థి భూమా అఖిలప్రియ అన్నారు. పట్టణంలోని శ్రీరామ కళ్యాణ మండపంలో గురువారం తాలుకా జనసేన పార్టీ విస్తృతస్థాయి కార్యకర్తల సమావేశం తాలుకా జనసేన పార్టీ ఇంచార్జ్ ఇరిగెల రాంపుల్లారెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈసందర్భంగా ఎన్డీఏ కూటమి అభ్యర్థులు ఎంపి అభ్యర్థి బైరెడ్డి శబరి, ఆళ్లగడ్డ అసెంబ్లీ అభ్యర్థి భూమా అఖిలప్రియకు జనసేన పార్టీ గా సంపూర్ణ మద్దతు తెలియజేస్తూ తీర్మానం చేశారు. మే 13న జరిగే ఎన్నికల్లో కూటమి అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని ఇరిగెల రాంపుల్లారెడ్డి పిలుపునిచ్చారు. అనంతరం ఆళ్లగడ్డ టీడీపీ అభ్యర్థి భూమా అఖిలప్రియ మాట్లాడుతూ కూటమి ఏర్పాటులో కీలకపాత్ర పవన్ కళ్యాణ్‌దేనన్నారు. రాష్ట్రంలో ప్రజల ఆశీస్సులతో కూటమి అధికారంలోకి రానుందన్నారు. పవన్ కళ్యాణ్ త్యాగంతోనే కూటమి సాధ్యమైందన్నారు. రాష్ట్రం బాగు కోసమే ఆయన ఒకటి కాదు పది మెట్లు దిగి కూటమి ఏర్పాటుకు కారణ మయ్యారన్నారు. చంద్రబాబు అరెస్టు సమ యంలో పవన్ కళ్యాణ్ ఎంతో అండగా నిలిచారన్నారు. వైసీపీరాష్ట్రానికి చేసిన అన్యాయాలు అన్ని ఇన్ని కావు.కులాల మతాల మధ్య చిచ్చు పెదు తున్నారన్నారు. యువతను డ్రగ్స్‌కు అలవాటు చేసి వారిని నిర్వర్యులను చేస్తున్నారన్నారు. రాష్ట్రంలో రాక్షస పాలన అంతం కోసమే తాను నంద్యాల టికెట్‌పై పట్టు పట్టలేదని ఎవరికి టికెట్ ఇచ్చినా గెలిపించుకుంటామని ఆనాడే లోకేష్‌కు తెలియజేశానన్నారు. తన తల్లిదండ్రుల మరణించిన తరు వాతకూడా తాను కార్యకర్తలకు అండగా ఉండేందుకు రాజకీయాలను కొన సాగించానన్నారు. తాను ఆళ్లగడ్డలో గెలిస్తే కూటమిలోని అన్ని రాజకీయ పార్టీల కార్యకర్తలు గెలిచినట్లే నన్నారు. ఆళ్లగడ్డలో ఎమ్మెల్యే అన్యాయాలు, అక్రమాలు ఆకాశాన్నంటాయన్నారు. కూటమి పార్టీలోని కార్యకర్తలం దరూ సైనికుల్లా పని చేసి తన గెలుపుకు కృషి చేయాలన్నారు. బైరెడ్డి రాజశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ ఆళ్లగడ్డలో ఎవ్వరు ఎమ్మెల్యేగా ఎన్నికైన అభి వృద్ధికి కృషి చేశారని అయితే ఐదేళ్లలో మాత్రం అన్యాయాలు అక్రమాలు చేసేందుకు పదవిని దుర్వినియోగం చేశారన్నారు. ఇలాంటి ఎమ్మెల్యేను ఓడించాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. నీటి ప్రాజెక్టులను పూర్తి చేసి ఈ ప్రాంతాన్ని సస్యశ్యామలం చేస్తామన్నారు. కెవి సుబ్బారెడ్డి, ఏరాసు ప్రతాప్‌రెడ్డి, సిపి శ్రీనివాసరెడ్డి, ఇరిగెల సోదరులు, తదితరులు పాల్గొన్నారు.

మరిన్ని వార్తలు E-PAPERలో

విశాలాంధ్ర కర్నూలు
www.visalaandhra.com
కర్నూలు, శుక్రవారం 19, ఏప్రిల్ 2024

టీడీపీ, వైసీపీలకు ఓటుతో బుద్ధి చెబుదాం-పి.రామచంద్రయ్య

విశాలాంధ్ర-పత్తికొండ: తెలుగుదేశం, వైసీపీలక ఓటుతో బుద్ధిచెబుదామని సీపీఐ అసెంబ్లీ అభ్యర్థి పి.రామచంద్రయ్య ఓటర్లను అభ్యర్థించారు. గురువారం ఉపాధిహామీ కూలీలు రెండవ రోజు కలుసుకుని ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం, వైసీపీలు పత్తికొండ నియోజకవర్గాన్ని ఏమాత్రం అభివృద్ధి చేసింది లేదన్నారు.40 ఏళ్లుగా పత్తికొండ నియోజకవర్గం అభివృద్ధికై సీపీఐ ఆధ్వర్యంలో అనేక ప్రజా ఉద్యమాలు చేపట్టడం జరిగిందన్నారు. రాయలసీమకు కృష్ణా జలాలు మళ్లించాలని, హంద్రీనీవా ప్రాజెక్ట్ సాధనకై, ఈప్రాంత రైతుల పంట పొలాలకు సాగునీరు అందించాలని, 106 చెరువులకు నీళ్ల నింపాలని, అనేక ఉద్యమాలు చేసిన ఫలితంగానే, నేడు పత్తికొండకు హంద్రీనీవా ప్రాజెక్టు రావడం జరిగిందన్నారు. పత్తికొండ నియోజకవర్గ ప్రజలు తెలుగుదేశం, వైసీపీలకు ఓటుతో బుద్ధి చెప్పి, ప్రజా ఉద్యమాలు చేపట్టే సీపీఐ అసెంబ్లీ అభ్యర్థి పి.రామచంద్రయ్య కంకి కొడవలి గుర్తుకు, కాంగ్రెస్ పార్లమెంట్ అభ్యర్థి రాంపుల్లయ్య యాదవ్ హస్తం గుర్తుకు తమ అమూల్యమైన ఓట్లు వేసి పత్తికొండ నియోజకవర్గ అభివృద్ధికి తోడ్పాటు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి డి. రాజాసాహెబ్, పట్టణ కార్యదర్శి రామాంజనేయులు, నాయకులు రవికుమార్, హనుమంతు, అబ్బాస్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

నేటి నుండి జిల్లాలో వైయస్ షర్మిల ఏపీ న్యాయయాత్ర

విశాలాంధ్ర -జిల్లా పరిషత్తు: ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల సార్వత్రిక ఎన్నికల దృష్ట్యా చేపట్టిన ఏపీ న్యాయ యాత్రను విజయవంతం చేయాలని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు బాబురావు పిలుపు నిచ్చారు. గురు వారం జిల్లా పార్టీ కార్యాలయం నుండి పత్రిక ప్రకటన విడుదల చేస్తూ సార్వత్రిక ఎన్నికల దృష్ట్యా ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల ఏపీ న్యాయయాత్రలో భాగంగా అనంతపురం జిల్లా ఉరవకొండ నుండి కర్నూలు జిల్లాలోనికి ప్రవేశించనుంది. ఈనెల 18వ తేదీ రాత్రి ఆలూరులో బస చేస్తారని, మరు సటి రోజు 19న ఉదయం 10 గంటలకు ఆలూరులో కార్నర్ మీటింగ్ ఉంటుందని అనంతరం ఆదోనిలో సాయంత్రం 4 గంటలకు కార్నర్ సమావేశం. ఎమ్మిగనూరులో సాయంత్రం 6 గంటలకు కార్నర్ మీటింగ్ ఉంటుందని, అనంతరం కడపకు బయలుదేరి వెళుతుంది. 20న ఉదయం షర్మిల, కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థిగా కడపలో నామినేషన్ వేసి శనివారం సాయంత్రం 6 గంటలకు కోడుమూరులో కోట్ల సర్కిల్‌లో కార్నర్ సమావేశం ఉంటుంది. అనంతరం కర్నూలులో రాత్రి బస చేస్తారని 21న ఆదివారం ఉదయం10 గం"లకు యాత్ర ప్రారంభమై బళ్లారి చౌరస్త, కొత్త బస్టాండ్, శ్రీరామటాకీస్, ఐదు రోడ్ల సర్కిల్, వైఎస్ఆర్ సర్కిల్, గౌసియా హాస్పిటల్, కొండారెడ్డి బురుజు, పాత బస్టాండ్, కింగ్ మార్కెట్, గడియారం హాస్పిటల్, చౌకులో మీటింగ్. వన్ టౌన్ పోలీస్ స్టేషన్, జమ్మి చెట్టు,జోహారాపురం, వెంకాయపల్లి, గార్గేయపురం మీదుగా నంద్యాల జిల్లాలోనికి యాత్ర ప్రవేశిస్తుంది.షర్మిలతో పాటు డిసిసి అధ్యక్షులు బాబురావు, కర్నూలు సిటీ కాంగ్రెస్ అధ్యక్షులు జాన్‌విల్సన్, కర్నూలు పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి పీజీ రాం పుల్లయ్య యాదవ్, అసెంబ్లీ నియోజకవర్గాల కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు, నియోజకవర్గాల కాంగ్రెస్ ఇన్చార్జీలు, ఈ యాత్రలో వెంట ఉంటారు. కర్నూలు జిల్లా ప్రజలు, పిసిసి సభ్యులు, డిసిసి కార్యవర్గ సభ్యులు, పార్టీ అనుబంధ సంస్థల జిల్లా మహిళా కాంగ్రెస్, ఐఎన్‌టీయుసి, యూత్ కాంగ్రెస్, ఎన్ఎస్యుఐ, సేవాదళ్, ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ, మైనార్టీ సెల్, కిసాన్ సెల్, డాక్టర్ సెల్, లేబర్ సెల్, సాంస్కృతిక విభాగాల అధ్యక్షులు మరియు సభ్యులు, మండలాల కాంగ్రెస్ అధ్యక్షులు, కార్యకర్తలు అభిమానులు పార్టీ శ్రేయోభిలాషులు కాంగ్రెస్ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొని యాత్రను విజయవంతం చేయాలని బాబురావు కోరారు.

ఏడు అసెంబ్లీ సీట్లు..నామినేషన్లు తొమ్మిది

విశాలాంధ్ర బ్యూరో-కర్నూలు : జిల్లాలోని 7 అసెంబ్లీలకు గాను గురువారం మొదటి రోజు 9 నామినేషన్‌లు దాఖాలు అయ్యాయి. కోడుమూరు నుండి టీడీపీ అభ్యర్థి బొగ్గుల దస్తగిరి, వైసీపీ కోడుమూరు అభ్యర్థి తరుపున శివశంకర్ నామినేషన్ వేశారు. ఎమ్మిగనూరు నుండి వైసీపీ అభ్యర్థి బుట్టరేణుక,టీడీపీనుండి బీవీ జయనాగేశ్వరరెడ్డి, తెలుగుదేశంపార్టీ తరపున బైరెడ్డి నిత్యాదేవిలు నామి నేషన్లు వేశారు. కర్నూలు అసెంబ్లీ నుండి సోషల్ డెమెక్రటిక్ పార్టీఆఫ్ ఇండియా అభ్యర్థిగా అజీజ్ మియా నామినేషన్ వేయగా, అన్నా వైఎస్ఆర్ పార్టీ తరుపున అబ్దుల్ సత్తార్ రెండు సెట్ల నామినేషన్ దాఖలు చేశారు.ఆదోని నుండి బహుసమాజ్ పార్టీ నుండి అసియాభానులు నామినేషన్ దాఖాలు చేశారు.

తొలి రోజు రెండు నామినేషన్ల దాఖలు

కర్నూలుసిటీ: 2024 సార్వత్రిక ఎన్నికల నామినేషన్ల ప్రక్రియ గురువారం ప్రారంభం కాగా, కర్నూలు అసెంబ్లీ నియో జకవర్గానికి సంబంధిం చి తొలి రోజు రెండు నామినేషన్లు దాఖలు అయ్యాయనిరిటర్నింగ్ అధికారి, నగరపాలక సంస్థ కమిషనర్ ఏ.భార్గవ తేజ తెలిపారు. సోషల్ డెమొక్రటిక్ పార్టీ ఆఫ్ ఇండియా అభ్యర్థిగా ఖలీల్ అహ్మద్ షేక్ ఒక సెట్, అన్నా వైయ స్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గాజుల అబ్దుల్ సత్తార్ రెండు సెట్ల నామి నేషన్లు దాఖలు చేశారని వివరించారు.

బీవీ.జయనాగేశ్వరరెడ్డి నామినేషన్ దాఖలు

విశాలాంధ్ర-ఎమ్మిగనూరు : నియోజకవర్గ ఎన్డీఏ కూటమి అభ్యర్థిగా

డాక్టర్ బీవీ జయ నాగేశ్వరరెడ్డి నామి నేషన్ దాఖలు చేశారు. గురువారం పట్టణంలోని వెంకటేశ్వర స్వామి దేవాలయంలో, శ్రీ నీల కంఠశ్వర స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ర్యాలీగా సోమప్ప సర్కిల్‌కి చేరుకొని తహశీల్దార్ కార్యాలయంలో ఎన్నికల అధికారికి నామినేషన్ పత్రాలను అందజేశారు.కార్యక్రమంలో వారితో పాటు కర్నూలు పార్లమెంట్ సభ్యులుడా.సంజీవ్‌కుమార్,పార్టీ రాష్ట్రనాయకులు మాచాని సోమనాథ్, బిజెపి,జనసేన నాయకులు పాల్గొన్నారు. ఈసంధర్భంగా వారు మాట్లాడుతూ ఇప్పుడు జరిగే ఎన్నికలు న్యాయానికి-అన్యాయాన్ని, నీతికి -అవినీతికి జరిగే ఎన్నికలు అని,కార్యకర్తలు ఈ కురుక్షేత్ర యుద్ధంలో తెలుగు దేశం పార్టీ గెలుపు లక్ష్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ వ్యాప్తంగా టీడీపీ,బిజెపి,జనసేన నాయకులు ప్రజలు పాల్గొన్నారు.

జగనన్నకు మద్దతు తెలుపుదాం-ఎంపీపీ అమరేష్

విశాలాంధ్ర-కౌతాళం రూరల్ :రాబోయే ఎన్నికలలో జగనన్న మద్దతుగా ఉండి సంక్షేమాన్ని ముందుకు తీసు కెళదామని మండల అధ్యక్షులు అమరేష్ మండల కన్వీనర్ ప్రహల్లాద చారి,కుటుంబ సభ్యులు గిరిజమ్మ ప్రియాంక, అనూష అన్నారు. గురువారం ఉదయం మండల పరిధిలోని చూడి, ఎరిగేరి, తోవి గ్రామ పంచాయితీల్లో ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ సంక్షేమ పథకాలతో బడుగు బలహీన వర్గాలతో పాటు రైతులకు విద్యార్థులకు చేతివృత్తు దారులకు ప్రతి ఒక్కరికి ఆర్థిక సహాయం అందజేస్తూ ఆర్థికంగా అభివృద్ధి చెందే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. పథకాలు అలాగే కొనసాగాలంటే మే 13న జరగనున్న ఎన్నికలలో వైసీపీకి ఓటు వేసి విజయానికి నాంది పలకాలని కోరారు.కార్యక్రమంలో కోఆప్షన్ నెంబర్ మహబూబ్ సాబ్, మండల ఉపాధ్యక్షులు బజ్జి స్వామి, మాజీ ఎంపీటీసీ చౌదరి బసవ, కౌతాళం సర్పంచు పాల్ దినాకర్, క్యాంప్ అనిల్ కుమార్, చూడి మాజీ సర్పంచు రమేష్ ,ఉప్పలప్ప, ఎరిగేరి నీలకంఠ రెడ్డి, సర్పంచ్ నరసప్ప, వద్దే రాముడు, తిక్కయ్య, భీమేష్ తదితరులు పాల్గొన్నారు.

ఉచిత బస్సు ప్రయాణం- టీడీపీ అభ్యర్థి రాఘవేంద్ర రెడ్డి

విశాలాంధ్ర-కౌతాళంరూరల్: రాష్ట్రంలోని ప్రతి మహిళకు ఉచిత బస్సు ప్రయాణం ఉంటుందని అందుకోసం రాబోయే ఎన్నికలలో బడుగు బలహీన పార్టీ తెలుగుదేశం పార్టీకి సహకారం అందించి విజయం అందించాలని మంత్రాలయం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ అభ్యర్థి రాఘవేందర్ రెడ్డి అన్నారు. గురువారం ఉదయం మండల పరిధిలోని తిప్పలదొడ్డి, కరణి, మల్లన్న హట్టి, చిరుతపల్లి, చూడిల్లో ప్రచార కార్యక్రమం లో నిర్వహించారు. ఈ సందర్భంగా అభ్యర్థి మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ అధికారం రాగానే ప్రతి మహిళకు ఉచిత ప్రయాణం ఉంటుందని, ప్రతి విద్యార్థికి రూ. 15వేలు ఆర్థిక సాయం, గృహిణికి ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా అందజేయడం జరుగుతుందని వివరించారు. ఐదేళ్ల పాలనలో జగన్మోహన్ రెడ్డి చేసింది ఏమీ లేదన్నారు. నిత్యవసర సరుకులు, పెట్రోల్,డీజిల్ ధరలు ఆకాశానంటిన ధరలను అదుపు చేయలేని సీఎం రాష్ట్రంలో ఉన్నాడని విచారం వ్యక్తం చేశారు. అందుకోసం ప్రతి ఒక్కరూ తెలుగుదేశం పార్టీకి అండగా నిలిచి విజయంలో కీలకపాత్ర పోషించాలని కోరారు. కార్యక్రమంలో తెలుగు యువత నాయకులు సురేష్,చిన్న, లక్కే గోవిందు, మల్లయ్యలు పాల్గొన్నారు.

నిత్యావసర ధరలు పెరగడానికి వైసీపీ వైఫల్యమే

విశాలాంధ్ర-ఆదోని రూరల్ : రాష్ట్రంలో నిత్యావసర ధరలు పెరిగాయాంటే వైసీపీ ప్రభుత్వ వైఫల్యమే అంటూ కూటమి అభ్యర్థి డాక్టర్ పార్థసారథి విమర్శల వర్షం గుర్తించారు. గురువారం మండలంలోని పెద్ద పెండేకల్, ఆరెకల్ గ్రామాలలో ఎలక్షన్ క్యాంపెన్ నిర్వహించడం జరిగింది.వైసీపీ ప్రభుత్వం చేసిన అరాచకాలతో ప్రజలను వక్కదో పట్టించేందుకే రాష్ట్ర ప్రభుత్వం కుట్ర పూరితా రాజకీయాలు చేస్తున్నారని అగ్రహావ్యక్తం చేశారు.రాష్ట్రంలో పెట్రోల్, డీజిల్ పెరగడానికి వైసీపీ ప్రభుత్వం బాధ్యత వహించాల్సి ఉంటుందని పక్క రాష్ట్రంలో పెట్రోల్ 95 రూపాయలకే లీటర్ దొరుకుతుంటే, 115 రూపాయలకు దొరుకుతుందని రాష్ట్ర ప్రభుత్వం పెంచిన పన్నును 10 రూపాయలు తగ్గించాలని కేంద్ర ప్రభుత్వం కోరితే తగ్గించకుండా కేంద్ర ప్రభుత్వం పై దుమ్మెత్తి పోయడం ఎంతవరకు సమంజసంమన్నారు. ఆదోని నియోజకవర్గంలోనిఎమ్మెల్యే సాయి ప్రసాద్ రెడ్డి చేసిన దందాలకు దౌర్జన్యాలకు ప్రజలు విసిగి చెందిన పోయారని, ప్రజల దీవెనలతో అత్యధిక మెజార్టీతో ఆదోని నియోజకవర్గం అభివృద్ధికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

ఎమ్మిగనూరు వైసీపీ అభ్యర్థిగా బుట్టా నామినేషన్

విశాలాంధ్ర-ఎమ్మిగనూరు: ఎమ్మిగనూరు వైసీపీ అభ్యర్థిగా బుట్టా రేణుక నామినేషన్ వేశారు. గురువారం నామినేషన్‌లు వేసేందుకు మొదటి ప్రారంభం రోజు వేలాది మంది కార్యకర్తలు, నాయకులతో కలసి భారీర్యాలీగా తహశీల్దార్ కార్యాలయం చేరుకున్నారు.అనంతరం నామినేషన్ పత్రాలు ఆర్వోకు అందచేశారు. వైసీపీ కార్యాలయం నుండి బారీ ఎత్తున బైక్ ర్యాలీ,ర్యాలీగా తహసీల్దార్ కార్యాలయంకు చేరుకొని అక్కడ ఆర్వోకు నామినేషన్ పత్రాలు అందచేశారు. అంతకు ముందు గుడిలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే ఎర్రకోట చెన్నకేశవరెడ్డి, వైసీపీ ఎంపీ అభ్యర్థి బీవై రామయ్య, వైసీపీ నాయకులు రుద్రాగౌడ్, బుట్టా నీలకంఠం, కుర్ణి కార్పొరేషన్ చైర్మెన్ బుట్టా శారద,వైసీపీ మండల కన్వీనర్ బీసీరెడ్డి తదితరులు పాల్గొన్నారు. ర్యాలీలో వైసీపీ నాయకులు కార్యకర్తలు భారీ ఎత్తున పాల్గొన్నారు.

కూటమిని గెలిపించండి

విశాలాంధ్ర-కోసిగి: కూటమి అభ్యర్థిని గెలిపించాలని రాబోయేది తెలుగుదేశం పా ర్టీ ప్రభు త్వమేనని ఆపార్టీ యువ నాయకులు రామకృష్ణరెడ్డి, మండల కన్వీనర్ జ్ఞానేష్, సర్పంచు మల్లి కార్జు న, ముత్తురెడ్డి, రామిరెడ్డి, నర్సిరెడ్డిలు పేర్కొన్నారు. గురువారం మండల పరిధిలోని నేలకోసిగి, ఆర్లబండ గ్రామాల్లో ఇంటింటికి ప్రచారం నిర్వహించారు.ఈసందర్భంగా వారు మాట్లాడుతూ సూపర్ సిక్స్ పథకాలతో ప్రతి ఒక్కలబ్ధిదారుడు అభివృద్ధి చెందుతాడన్నారు. వైసీపీ ప్రభుత్వం నవరత్నాలతో రాష్ట్ర ప్రజలు ఒరిగిందేమీ లేదన్నారు . గ్రామాల్లో రోడ్లు, తాగునీరు, విద్యుత్ లైట్లు లేక కనీస సౌకర్యాలు లేక గ్రామీణ ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని మండిపడ్డారు. మీ అమూల్యమైన రెండు ఓట్లను ఒక ఓటు ఎంపీ అభ్యర్థి అయినా పంచలింగాల నాగరాజుకు , మరో ఓటు మంత్రాలయం కూటమి అభ్యర్థి అయిన రాఘవేంద్రరెడ్డికి సైకిల్ గుర్తుపై వేసి అఖండ మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను కోరారు.రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో ప్రతి ఒక్కరు ఓటు వేసి టిడిపి ప్రభుత్వాన్ని అధికారంలోకి తీసుకురావాలన్నారు. టీడీపీ నాయకులు రామంజి, పరమేష్, చిన్న వీరయ్య, సంజీవయ్య నారా

విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతున్న కేజీబీవీ ప్రిన్సిపల్ మాకొద్దు బాబోయ్..!

విశాలాంధ్ర -చిప్పగిరి: విద్యార్థినీల జీవితాల్లో మంచి నడవడికలు నేర్పిస్తూ భవిష్యత్తుకు బాటలు వేయాల్సిన పాఠశాలలో విద్యార్థినీలను వేధిస్తు వారి జీవితాలతో ఆడుకుంటున్న మహాత్మా గాంధీ కస్తూరిబా బాలికల పాఠశాల ప్రిన్సిపల్ మాకు వద్దు అంటూ పాఠశాల విద్యార్థినిలు, వారి తల్లిదండ్రులు ఆందోళనకు దిగిన సంఘటన గురువారం మండలంలో చోటుచేసుకుంది. చిప్పగిరి మహాత్మా గాంధీ కస్తూరిబా పాఠశాల విద్యార్థినీలు పాత్రికేయులకు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. పాఠశాల ప్రిన్సిపల్ సౌజన్య విద్యార్థినీలను వేధిస్తూ భవిష్యత్ నాశనం చేస్తున్నారని విద్యార్థినిలు వాపోయారు. దీంతో ఒక్కసారిగా విద్యార్థినిలు తల్లి దండ్రులు ప్రిన్సిపల్ సౌజన్య వద్దు మా పిల్లల భవిష్యత్తు ముద్దు అంటూ నినాదాలు చేస్తూ ప్లేడ్ కార్డులు పట్టుకొని పాఠ శాల ముందు ఆందోళన కార్యక్రమాన్ని చేపట్టారు. దీంతో చిప్పగిరి పోలీసులు కలుగ చేసుకొని విద్యార్థినిల తల్లిదండ్రులకు నచ్చ చెప్పినప్పటికీ ససేమీరా అంటూ పాఠశాల ముందు కూర్చుండి పోయారు. పాఠశాలలో విద్యను అభ్యసించే విద్యార్థినీలు తల్లి దండ్రులు పాఠశాలకు వస్తే పిల్లలతో మాట్లాడకూడదు అంటూ విద్యార్థులకు ఎలాంటి సంబంధం లేని వ్యక్తులతో మాత్రం పాఠశాల ఆవరణలోకి పిలుచుకొని మాట్లాడి పంపిస్తుందని విద్యార్థులు పాత్రికేయుల దృష్టికి తీసుకొచ్చారు. చదువుకునే సమయంలోనూ విద్యార్థినీలను ప్రిన్సిపల్ గదికి పిలిపించుకొని వేధించే వారిని కనుకనే మాకు ప్రిన్సిపల్ సౌజన్య వద్దు మా పిల్లల భవిష్యత్తు ముద్దేనంటూ తక్షణమే జిల్లా ఉన్నతాధికారులు కలుగజేసుకొని పాఠశాల ప్రిన్సిపల్ సౌజన్యను బదిలీ చేయాలని, లేకపోతే మా పిల్లలు వేరే పాఠశాలలో చేర్పించుకునేందుకు అనుమతి ఇవ్వాలని వారి తల్లిదండ్రులు ఉన్నతాధికారులకు విజ్ఞప్తి చేశారు.

పెద్దకడుబూరు మండల అభివృద్ధికి కృషి చేద్దాం

మండల సర్వసభ్య సమావేశంలో ఎంపీపీ శ్రీవిద్య

విశాలాంధ్ర - పెద్దకడబూరు : మండల అభివృద్ధికి చిత్తశుద్ధితో కృషి చేయాలని ఎంపీపీ శ్రీవిద్య ఆయాశాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులను కోరారు. గురువారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో జనార్ధన్ ఆధ్వర్యంలో ఎంపీపీ శ్రీవిద్య అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ ఎన్నికల కోడ్‌ను దృష్టిలో ఉంచుకొని మండలంలోని వివిధ గ్రామాల్లో వేసవి దృష్ట్యా తాగునీటి సరఫరాపై ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. గ్రామాల్లో ఎక్కడైనా చేతిపంపులు రిపేరికి వచ్చి ఉంటే వెంటనే మరమ్మతులు చేయాలని సూచించారు. విద్యుత్ సరఫరాలో కూడా జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. వేసవికాలం కావడంతో ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా విద్యుత్ సరఫరా చేయాలని, అనవసరపు కోతలతో ప్రజలను ఇబ్బందులకు గురి చేయవద్దని తెలిపారు. అలాగే మండలం లోని అన్ని గ్రామాల్లో ఉపాధి హామీ పథకం కింద కూలీలకు పనులు కల్పించి ఉపాధి చూపాలని ఉపాధి సిబ్బందిని ఆదేశించారు. అలాగే వేతనాలు కూడా కూలీలకు సకాలంలో అందేలా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ రాజేశ్వరి, వైస్ ఎంపీపీలు ముత్తమ్మ, ఇర్ఫాన్ దేశాయ్, ఏఈలు సాయి కుమార్, వేణుగోపాల్, సుబ్బారెడ్డి, ఎంపీటీసీలు సర్పంచులు పాల్గొన్నారు.

బడుగు బలహీన వర్గాల అభివృద్ధి లక్ష్యం- వైసీపీ అభ్యర్థి విరుపాక్షి

విశాలాంధ్ర-చిప్పగిరి: బడుగు బలహీన వర్గాల అభివృద్ధి లక్ష్యముగా వైసీపీ ప్రభుత్వం పని చేస్తుందని ఆలూరు వైసీపీ అభ్యర్థి విరుపాక్షి అన్నారు. గురువారం మండల పరిధిలోని బెల్డోన, తిమ్మాపురం, నగరడోన, రామదుర్గంలలో విరుపాక్షి ఆధ్వర్యంలో ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వైకుంఠం మల్లికార్జున చౌదరి, బళ్లారి డిప్యూటీ మాజీ మేయర్ శశికళ హాజరయ్యారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలోని బడుగుబలహీన వర్గాల అభివృద్ధి లక్ష్యంగా ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ముందుకు వెళ్తున్నారని అందులో భాగంగానే రాష్ట్ర నిరుపేదల కొరకు ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశ పెట్టడం జరిగిందన్నారు. రాష్ట్ర ప్రజలను దృష్టిలో ఉంచుకొని వారి సమస్యలు ఎప్పటి కప్పుడు గుర్తిస్తూ సమస్యలు పరిష్కారమే లక్ష్యంగా పని చేయడం జరుగుతుందన్నారు. నిరుపేద విద్యార్థి విద్యార్థులు కొరకు కార్పొరేట్ పాఠశాలలతో పోటీ పడి ఆదర్శ పాఠశాలలను తీసుకొని వచ్చి విద్యార్థి విద్యార్థులు భవిష్యత్తుకు బాటలు వేయడం జరిగిందన్నారు.ప్రభుత్వ పాఠశాలలో నాడు-నేడు పథకం ద్వారా పాఠశాలలకు కొత్త వైభవం తీసుకురావడం జరిగిందన్నారు. ప్రస్తుతం ప్రభుత్వ పాఠశాలలో ప్రవేశాల కొరకు విద్యార్థులు అధిక సంఖ్యలో దరఖాస్తు చేసుకుంటున్నారన్నారు. ఈ కార్యక్రమంలో మండల వైసీపీ కన్వీనర్ జూటూరు మారయ్య, వైకుంఠంమల్లికార్జునచౌదరి, పెద్దహోతులు సౌమ్య రెడ్డి, బళ్లారి మాజీ డిప్యూటీ చైర్మన్ శశికళ, నాగేంద్ర, విక్రాంత్‌రెడ్డి, మాజీ మండల వైసీపీ కన్వీనర్ ఓబులేసు, వైఎస్ఆర్సిపి నాయకులు హేమంత్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

వేదవతి-గుండ్రేవుల పూర్తి చేసి..జిల్లాలో వలసల నివారిస్తాం-టీడీపీ ఎంపీ అభ్యర్థి నాగరాజు

విశాలాంధ్ర బ్యూరో - కర్నూలు : రాబోయోది టీడీపీ ప్రభుత్వమే చంద్రబాబునాయుడు సీఎం కాగానే కర్నూలు పార్లమెంట్ పరిధిలోని వేదవతి, గుండ్రేవుల ప్రాజెక్టులు పూర్తిచేసి జిల్లాలో వలసలు లేకుండా చేస్తామని టీడీపీ ఎంపీ అభ్యర్థి బస్తిపాడునాగరాజు అన్నారు. గురువారం మొదటి రోజు ఆయన కర్నూలు ఎంపీగా కలెక్టరేట్‌లోని ఆర్ఓ ఛాంబర్‌లో ఎన్నికల అ ధికారి సృజనకు నామినేషన్ పత్రాలు అందచేశారు.. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ కర్నూలుజిల్లాలో ప్రతి ఏడాది కరువు విలయతాండవం చేస్తుందన్నారు. కరువు వలన ప్రజలు పెద్దఎత్తున వలసలు పోతున్నారని టీడీపీ అధికారంలోకి రాగానే వలసల నివారణకు చర్యలు తీసుకుంటామన్నారు. కర్నూలుజిల్లాలో పరిశ్రమలు నెలకొ ల్పడమే కాకుండా సాగునీటి ప్రాజెక్టు చేపడతామన్నారు. దీని వలన సాగు, తాగునీటి ఇబ్బందులు లేకుండా చేస్తామన్నారు. కర్నూలు పార్లమెంట్‌లోని 7 నియోజకవర్గాల్లో టీడీపీ అభ్యర్థులను గెలిపించాలని , ఎంపీగా తనకు ఓటువేసి గెలిపించాలని కోరారు. రాష్ట్రంలో టీడీపీ ప్రభంజనం రాబోతుందని ఈ రాక్షస పాలనకు ప్రజలు అంతం పలుకుతారన్నారు.మే 13 ఎన్నికలు జరగబోతున్నాయని విజ్ఞులైన ప్రజలు ఆలోచించి ఓటువేయాలన్నాఆరు. జగన్ మోహన్‌రెడ్డి ఒక్క అవకాశం ఇవ్వమని కోరితే ప్రజలు అవకాశం ఇస్తే రాష్ట్రాన్ని అప్పులపాలు చేశారని , 20 అసంవత్సరాలు అభివృద్ధిలో వెనక్కుపోయిందన్నారు. ప్రజలు ఆలోచించి ఓటువేసి టీడీపీని గెలిపించాలని కోరారు. టీడీపీ అధికారంలోకి రాగానే కర్నూలు జిల్లా అభివృద్ధికి తమ వంతుగా కృషిచేస్తామన్నారు. అంతకు ఆయన నామినేషన్ పత్రాలను ఆర్ఓ ఎన్నికల అధికారి సృజనకు అందచేశారు. నామినేషన్ మొదటి రోజునే ఆయన నామినేషన్ వేశారు.

నాటు సారా బట్టీలపై పోలీసులు దాడి

విశాలాంధ్ర-ఆదోని రూరల్: మండలంలోని దిబ్బనల్ గ్రామ కొండల్లో నాటు సారా తయారి బట్టీలపై తాలూకా పోలీసులు దాడులు నిర్వహించి పట్టణానికి చెందిన బోయ నరసన్న,బోయ నాగేంద్రలను అదుపులోకి తీసుకోని దాదాపు 100 లీటర్ల నాటు సారాను స్వదిన పరుచుకొని,1000 లీటర్ల ఊటను ధ్వంసం చేశారు.గురువారం ట్రైనింగ్ డియస్పి దిరాజ్,తాలూకా సీఐ నిరంజన్ రెడ్డి,ఎస్సై ఎర్రిస్వామి, సిబ్బందితో కలసి జిల్లా పోలీస్ యంత్రాంగం ఆదేశాల మేరకు ముమ్మర దాడులు నిర్వహించే పట్టుబడిన నాటుసారాను మీడియా సమావేశంలో చూపారు. నిందితులను కోర్టులో హాజరపరిచి కోర్టు ఆదేశాల మేరకు నిందితులను రిమాండ్కు తరలించినట్లు తాలూకా పోలీసులు తెలిపారు.

వైసీపీ నుండి టీడీపీలోకి చేరికలు

విశాలాంధ్ర-కర్నూలు సిటీ: కర్నూలు నగరంలోని 6వ వార్డుకు చెందిన వైసీపీ నాయకుడు షేక్ ఇంతియజ్‌బాష తెలుగుదేశం పార్టీలో చేరారు. కర్నూలు నియోజకవర్గ పార్టీ అభ్యర్థి టీ.జీ.భరత్ కార్యాలయంలో టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. ఈయనతో పాటు సాజిద్ బాష, సర్దార్, ఉమర్, జుబేర్, తదితరులకుటి.జి.భరత్ కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. టీడీపీతోనే రాష్ట్రానికి మంచి జరుగుతుందని టి.జి. భరత్ చెప్పారు. పార్టీని అధికారంలోకి తీసుకొచ్చేందుకు కష్టపడాలని వారికి భరత్ సూచించారు.కార్యక్రమంలో జనసేన ఇంచార్జి ఆర్షద్, టీడీపీ 6వ వార్డు ఇంచార్జి ఇబ్రహీం, ఉస్మాన్, తదితరులు పాల్గొన్నారు.

జాతీయస్థాయిలో విద్యార్థులు ప్రతిభ

విశాలాంధ్ర-ఆదోని రూరల్ : పట్టణంలోనే శ్రీచైతన్య పాఠశాలకు చెందిన విద్యార్థులు (ఎన్ఏఎస్ఏ-ఎన్ఎస్ఎస్) స్పేస్ సెటిల్మెంట్ కాంటెస్ట్-2024 జాతీయస్థాయిలో మొదటి అవార్డు కైవసం చేసుకున్నట్లు ప్రిన్సిపల్ గౌస్యకాణం మీడియాకు తెలిపారు. అవార్డులకు ఎంపికైన విద్యార్థి దివ్య కృతి, శైలస్య,సాయి మనీష్,రవిరాజు,సంతోష్, వీరేంద్ర, జాహ్నవి, ఈశా ,పవన్ కుమార్, తర్షిత్‌భాష, భువన్ చంద్ర నాయక్ లను అభినందిస్తూ ప్రశంసా పత్రాలు, మెడల్స్ అందచేశారు. ఇలాంటి అవార్డులు మరెన్నో కైవసం చేసుకోవలని ఆకాంక్షించారు.కార్యక్రమంలో ఏజీఎం సురేష్, ఆర్ఐ రంగారెడ్డి,నాగేశ్వరరావు,ఏవో అశోక్, వీరారెడ్డి, ఎన్ఎఎస్ఎ ఇన్చార్జి హిమబిందు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

లోక్ అదాలత్ న్యాయమూర్తికి సన్మాణం

విశాలాంధ్ర-కర్నూలు ఎడ్యుకేషన్: సత్తెనపల్లె బదిలీ అయిన లోక్ అదాలత్ న్యాయమూర్తిని వెంకట నాగ శ్రీనివాసరావు గురువారం తన చాంబర్లో ఘనంగా సన్మానించారు. కర్నూల్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు బి. కృష్ణమూర్తి, ప్రధాన కార్యదర్శి బి.ఎస్. రవికాంత్ ప్రసాద్, సీనియర్ న్యాయవాది పాపారావు, ఏ.శ్రీనివాసులు, జగదీష్, రాజేంద్రప్రసాద్, విక్రమ్‌సింగ్ తదితరులు సన్మాణించిన వారిలో ఉన్నారు. న్యాయమూర్తి వెంకట నాగ శ్రీనివాసరావు మాట్లాడుతూ న్యాయవాదులు నాకు ఎంతో ప్రోత్సహించారు. ఉద్యోగరీత్యా బదిలీలు సర్వసాధారణం అన్నారు. నాకు సహకరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలియచేస్తున్నామన్నారు.

మరిన్ని వార్తలు E-PAPERలో

ముస్లింల మద్దతు వైసీపీకే

విశాలాంధ్ర-కోడుమూరు : నియోజకవర్గ కేంద్రమైన కోడుమూరు పట్టణానికి చెందిన ముస్లిం సోదరులు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి మద్దతు తెలుపుతూ,ఆ పార్టీ కండువాలు వేసుకుని మా మద్దతు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకేనని వెల్లడించారు. గురువారం పట్టణంలోని స్థానిక షాది ఖానా కాంప్లెక్స్‌లో హర్ష ముస్లిం యూత్ కార్యాలయాన్ని కుడా చైర్మన్ శ్రీ కోట్ల హర్షవర్ధన్ రెడ్డి,కోడుమూరు వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ ఆదిమూలపు సతీష్ ల చేతుల మీదుగా రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అనం తరం కోడుమూరు జడ్పిటిసి రఘునాథరెడ్డి, మండల కన్వీ నర్ రమేష్ నాయుడు, సింగిల్ విండో ప్రెసిడెంట్ కృష్ణా రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ ప్రవీణ్ కుమార్‌ల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లా వైసీపీ మైనార్టీ సెల్ విభాగం ఆర్గనైజింగ్ సెక్రటరీ సాజిత్ అలీ ఆధ్వర్యంలో దాదాపు 200 మంది ముస్లిం మత పెద్దలు,ముస్లిం యువ కులు వైసీపీలోకి చేరారు.వీరికి కుడా చైర్మన్ కోట్ల హర్షవర్ధన్ రెడ్డి,నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ ఆది మూలపు సతీష్‌లు వైసీపీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు .ముస్లిం సోదరులు చిన్న మసీద్ ముత్తవల్లి ఇక్బాల్,ఇంతీయాజ్, ఫారూఖ్,అస్లాం,ముళ్ళ ఖాబీర్,ముళ్ళ షఫీ,కటికే మహబూబ్ బాష,రాజోలి ఖాజా,వర్కురు భాష,నబీభాయ్,కడ్డీ ఖజవలి,సుందరాయ్య నగర్ వాసులు నబీ,చుట్టల హుస్సేన్ లతో పాటు దాదాపు 200మంది ముస్లిం సోదరులు పార్టీలో చేరారు.ఈ సందర్భంగా పార్టీలో చేరిన ముస్లిం నేతలు మాట్లాడుతూ జగనన్న ప్రభుత్వం ద్వారా అన్ని వర్గాలలోని ప్రజలు సుఖశాంతులతో ఉన్నారని,జగనన్న ప్రభుత్వంలో సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కరికి అందాయన్నారు.రానున్న ఎన్నికల్లో రాబోయేది జగనన్న ప్రభుత్వమేనని ధీమా వ్యక్తం చేశారు.కోడుమూరులో వైఎస్ఆర్సిపి జెండా ఎగరడం ఖాయమన్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులు హాజరైన కుడా చైర్మన్ నియోజకవర్గ సమన్వయకర్త,కోట్ల హర్షవర్ధన్ రెడ్డి,కోడుమూరు నియోజకవర్గ వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ ఆదిమూలపు సతీష్ మాట్లాడుతూ జగనన్న ప్రభుత్వంలో ప్రతి ఇంటికి సంక్షేమ పథకాల ద్వారా లబ్ధి చేకూరిందని, కులమతాలకు తావివ్వకుండా అన్ని వర్గాల ప్రజలను ఒకేలా చూసి రాష్ట్రాన్ని ఆర్థికంగా అభివృద్ధి దిశలో తీసుకెళ్లిన ఘనత సీఎం వైయస్ జగన్ కే దక్కిందన్నారు.నియోజకవర్గాన్ని రానున్న రోజుల్లో మరింతగా అభివృద్ధి చేస్తామన్నారు.మే 13న జరిగే ఎన్నికలలో ఎంపీ అభ్యర్థి బివై రామయ్య,ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ ఆదిమూలపు సతీష్ ఫ్యాన్ గుర్తుకు ఓట్లు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. అంతకుముందు పట్టణంలోని ప్రధాన వీధుల్లో ముస్లిం సోదరులు పెద్ద ఎత్తున బైక్ ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో వైసిపి జిల్లా పబ్లిసిటీ వింగ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ గుంతకంటి మల్లారెడ్డి,రాంపురం శివరాముడు, డీలర్ జగదీష్,సాయి ముఖేష్,ముస్లిం పెద్దలు,ముస్లిం నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర కర్నూలు/నంద్యాల
www.visalaandra.com
కర్నూలు, శుక్రవారం 19, ఏప్రిల్ 2024

సూపర్ సిక్స్ పథకాలతోనే పేదలకు న్యాయం

విశాలాంధ్ర-కొలిమిగుండ్ల : టీడీపీ అధికారంలోకి రాగానే అమలు చేసే సూపర్ సిక్స్ పథకాలతోనే పేదలకు న్యాయం జరుగుతుందని మాజీ ఎమ్మెల్యే బనగానపల్లి నియోజకవర్గ టిడిపి అభ్యర్థి బీసీ జనార్ధన్ రెడ్డి కుమార్తె మనోరమారెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రంలోని టీడీపీ కార్యా లయంలో టీడీపీ మండల, ఆయా గ్రామాల నాయకులు, కార్యకర్తలతో ఆమె సమీక్షా సమావేశం నిర్వహించారు. సూపర్ సిక్స్ పథకాల గురించి ప్రజల్లోకి తీసుకువెళ్లడం, ఓటర్ల పరిశీలన, ప్రచారంలో ఇబ్బందులు తలెత్తితే నాయకత్వం దృష్టికి తీసుకురావడం, కూటమిలోని జనసేన, బిజెపి వారిని కలుపుకు వెళ్లడం తదితర వాటిపై చర్చించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అధికార పార్టీకి దీటుగా అందరు ప్రచారంలో పాల్గొని సమిష్టిగా మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్ రెడ్డి గెలుపునకు కృషి చేయాలన్నారు. టిడిపి అధినేత మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో అమలు చేయబోయే సూపర్ సిక్స్ పథకాలను ప్రజల్లోకి మరింతగా తీసుకువెళ్లి టిడిపికి ఓటర్లు పట్టం కట్టేలా చూడాలన్నారు. వైసిపి పాలనలో అన్ని వర్గాలు నష్టపోయాయన్నారు. ప్రచారంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తిన పార్టీ దృష్టికి తీసుకు రావాలని కోరారు. సమీక్ష సమావేశంలో టిడిపి మండల అధ్యక్షులు మూలే రామేశ్వర్ రెడ్డి, కోటపాడు శివరామిరెడ్డి, నాయకులు నంద్యాల రామేశ్వర్ రెడ్డి,వి ఆర్ లక్ష్మిరెడ్డి, పులి ప్రకాష్ రెడ్డి,కృష్ణ రంగారెడ్డి, హుస్సేన్ రెడ్డి, నంద్యాల ప్రసాద్, అందే రాము ఆయా గ్రామ నాయకులు పాల్గొన్నారు.

అద్దె ఇళ్లలో కూడా కుల వివక్షత- కులం తెలియగానే ఇల్లు ఖాళీ చేయాలని దాడి

విశాలాంధ్ర-నందికొట్కూరు:నందికొట్కూరు పట్టణంలోని సాయిబాబాపేట నందు ఓ దళిత కుటుంబం ఒక సంవత్సరం నుంచి ఆర్యవైశ్య ఇంట్లో బాడుగకు ఉండడం జరుగుతుంది. అయితే కులం తెలియగానే వెంటనే ఇల్లు కాళీ చేయాలని గత ఆరు నెలలుగా వేధిస్తున్నారు. కాళీ చేయకపోవడంతో దళిత కుటుంబం పై ఓనర్ దాడి చేసి గదిలో బంధించి తాళం వేసిన ఘటన బుధవారం చోటుచేసుకుంది. బాధితులు తెలిపిన వివరాల మేరకు గత ఆరు నెలల క్రితం సాయిబాబా పేట కాలనీలో ఆర్యవైశ్య కుటుంబానికి చెందిన యశ్వంత్ అనే వారి ఇంటి లో బాడుగకు దిగడం జరిగిందన్నారు. నాలుగు నెలల నుండి దళితులు మని తెలుసుకున్నాక వెంటనే ఖాళీ చేయాలని ఇబ్బందుల గురిచేయడంతోపాటుగా తమపై దాడి చేసి గదిలో బంధించారని మహిళ టి హేమలత, కుమారుడు టీ నాగరాజు బాధతో తన ఆవేదన వ్యక్తం చేశారు. తాము బిఎస్ఎన్ఎల్ లో ఉద్యోగిగా పనిచేశానని ఏనాడు ఎవరికి ఇబ్బంది కలిగించకుండా ఒంటరిగా, తన కుమారుడు వేరే ప్రాంతంలో ఉద్యోగం చేసుకుంటూ నెల నెల బాడుగ చెల్లించే వాళ్ళమన్నారు. అయితే చేరిన కొన్నాళ్లకు దళితుల మని తెలుసుకున్న ఇంటి ఓనర్ మా కాలనీయందు ఉన్న ఆర్యవైశ్యులను, ఇతరులను మా మీదకు రెచ్చగొట్టి మీరు తక్షణమే ఖాళీ చేయాలంటూ వేధింపులు చేయడం ప్రారంభించారన్నారు. దీంతోపాటు ఇంట్లో కరెంటు, మంచినీటి వాటర్ లేకుండా చేశారన్నారు. ఖా ళీ చేయడానికి సమయం ఇచ్చి కూడా మరల గత బుధవారం తన కులస్తులను, సంఘం నాయకులను వెంటబెట్టుకొని కొంతమందితో ఇంటి యజమానులు దాడి చేశారన్నారు. ఉద్యోగం చేసే మాలాంటి వారికే దళితులు మీరు, మా ఇంట్లో బాడుగ ఉండకూడదని దూషిస్తూ, అంటరాని వారు అంటూ అవమానిస్తూ కుల వివక్షత చూపిస్తూ ఇబ్బందులకు గురిచేసి ప్రస్తుత కాలంలో కూడా ఇది ఉన్నాయా అంటూ వారు వాపోతూ ఆవేదన వ్యక్తం చేశారు. తమను తమ కుమారుని ఇంట్లో బంధించి తాళం వేయడంతో విషయం తెలుసుకున్న స్థానిక ఎమ్మార్పీఎస్ నాయకులు వచ్చి ఇంటి తాళం తీసి బయటకు తీసుకురావడం జరిగిందని ఇంతటి దుర్మార్గం మరొకటి ఉండదని, తక్షణమే తమపై దాడి చేసిన వారిని, దళితులమని తెలుసుకొని ఇల్లు ఖాళీ చేయమంటూ, దాడికి పాల్పడిన ఇంటి యజమానిపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని వారు పోలీస్ అధికారులను వేడుకున్నారు. ఈ దాడి ఘటనపై గురువారం ఉదయం స్థానిక పట్టణ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు.

చేరికలతో జోరు మీద ఉన్న టీడీపీ

విశాలాంధ్ర-బనగానపల్లె: తెలుగుదేశం కార్యాలయంలో జరిగిన చేరికల కార్యక్రమంలో టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి బీసీ జనార్ధన్ రెడ్డి సమక్షంలో టీడీపీ కండువా కప్పుకున్న కొలి మిగుండ్ల కేంద్రానికి చెందిన రిటైర్డ్ వీఆర్వో రంగస్వా మి, కదిరి నరసి రెడ్డి, రంగస్వామి, రంగస్వామి, ఇగుటూరు సూర్యనారాయణ రెడ్డి, సాంబయ్య, నరసింహుడు, ఇగుటూరు శ్రీకాంత్ రెడ్డి, రవి కుమార్, రాజేష్, రఘు, తలారి రంగస్వామి, కుమార్, మధు, మద్దిలేటి, గుర్రప్ప, చరణ్, పెద్దయ్య, ఓభన్న, ఓబులేష్, అమ్మన్నగారి ఓభన్న, తదితర 30 కుటుంబాలు ,కోయిలకుంట్ల మండలం బిజీనేముల గ్రామానికి చెందిన వైసిపి కీలక నేత మాజీ సర్పంచ్ గద్దం భక్త ప్రహ్లాద రెడ్డి , బనగానపల్లె మండలం చెరువుపల్లి గ్రామానికి చెందిన వైసీపీ కీలక నేతలు మధు మోహన్ , ప్రభాస్ ,రంగస్వామి శంకరయ్య తదితరం 40 కుటుంబాలు వైసీపీ వీడి టీడీపీలో చేరడం జరిగింది. అలాగే కొలిమిగుండ్ల మండలం ఎమ్మార్పీఎస్ నాయకులు మంద కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు టిడిపి మద్దతుగా ఎన్నికల ప్రచారం చేసి బీసీ జనార్ధన్‌రెడ్డి గెలిపించు కుంటామన్నారు. ఈ సందర్భంగా బీసీ జనార్ధన్ రెడ్డి మాట్లాడుతూ గత ఐదేళ్ల వైసిపి ప్రభుత్వం లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఎంతో వెనకబడిపోయింది మనమందరం కలిసి చంద్రబాబు నాయుడుని ముఖ్యమంత్రి గా చేసుకోని రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించు కోవాలని పిలుపు నిచ్చారు. అంతేకాకుండా టీడీపీ లో చేరిన ప్రతీ ఒక్కరికి సముచిత స్థానం ఉంటుంది అని అన్నారు.

ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు పక్కిర రెడ్డి, టిడిపి కార్యకర్తలు, టిడిపి శ్రేణులు, బీసీ అభిమానులు పాల్గొన్నారు.

టీడీపీ తీర్థం పుచ్చుకున్న మాజీ సర్పంచులు

విశాలాంధ్ర-శిరివెళ్ళ : మండల పరిధి లోని కోటపాడు గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ లు గురువారం టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. ఓబుల కొండారెడ్డి, మరియు అనంతమ్మ,లు కోటపాడు గ్రామ పంచాయతీ సర్పంచ్ లుగా ఎన్నికయ్యారు గ్రామ పంచాయతీ అభివృద్ధికి కృషి చేశారు ఆళ్లగడ్డ టీడీపీ అభ్యర్థి వీరు మాజీ మంత్రి భూమా అఖిలప్రియ సమక్షంలో టీడీపీలో చేరారు.వీరితో పాటు నవీన్ కుమార్ రెడ్డి, యేసు రత్నం, కాశీ విరి అనుచర వర్గం టీడీపీ కండువా కప్పుకుని పార్టీలోకి చేరారు బటన్ లు నొక్కి పేదల జేబులకు చిల్లు పెట్టారని అన్నారు ప్రజలు గమనించి 2024 మే13న జరిగే ఎన్నికలలో సైకిల్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో టీడీపీ మండల కన్వీనర్ కాటంరెడ్డి శ్రీకాంత్ రెడ్డి, ప్రధాన గురజాల విజయ్ కుమార్ రెడ్డి, కల్లూరి నాగిరెడ్డి, తెలుగుదేశం పార్టీ నాయకులు, భూమా అభిమానులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

కూటమిలో అసమ్మతి సెగలు

విశాలాంధ్ర-మంత్రాలయం : నియోజకవర్గ కేంద్రమైన మంత్రాలయంలోని కూటమిలో అసమతి సెగలో వేడెక్కులున్నాయి. మంత్రాలయం మండలంలోని కల్లు దేవకుంట గ్రామంలో బిపిఆర్‌ఫామ్ హౌస్ దగ్గర విలేకరులతో ఏర్పాటు చేసిన సమావేశంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ ప్రత్యేక ఆహ్వానితుడు హైకోర్టు సీనియర్ న్యాయవాది పురుషోత్తంరెడ్డి విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ దేశం రాష్ట్రం బాగుండాలంటే బిజెపితోనే సాధ్యమని వారు అన్నారు. అలాగే వారు మాట్లాడుతూ వైయస్సార్సీపి హయంలో ప్రజలకు రైతులకు అభివృద్ధి ఏమీ లేదని రౌడీయిజం గుండాయిజం పెరిగింది తప్ప అభివృద్ధి చెందడంలో వైసీపీ ప్రభుత్వం ఘోరంగా విఫలం అయిందని వారు అన్నారు. అలాగే మంత్రాలయం నియోజకవర్గంలో కూటమి అభ్యర్థి అయినటువంటి. వారు. అందరినీ కలుపుకొని బడుగు బలహీన వర్గాల అందరితో ప్రచారం నిర్వహించాలే తప్ప బిజెపి పొత్తు లేకుండా మంత్రాలయం నియోజకవర్గంలో ప్రచారం నిర్వహిస్తున్నారని అలాగే మొన్న వచ్చినటువంటి నందమూరి బాలకృష్ణ. ప్రచారంలో భాగంగా ఎవరు కూడా సమాచారం ఇవ్వకుండా ఇలా చేయడం కూటమికి. పద్ధతి కాదని ఆయన ఘాటుగా విమర్శించారు. అలాగే బిజెపి నుంచి కోసిగి గ్రామానికి చెందిన బోయ రాముడు నుంచి నామినేషన్ వేపిస్తున్నామని లేకపోతే ఇండిపెండెంట్ అభ్యర్థిగా కూడా నామినేషన్ వేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాలుగు మండలాల నాయకులు రామకృష్ణ, మేరీ, నరసమ్మ తదితరులు ఉన్నారు.

ఆత్మకూరులో భారీ అగ్ని ప్రమాదం

విశాలాంధ్ర-ఆత్మకూరు టౌన్ : పట్టణంలోని రఘునాథ్ సెంటర్లో గల ఓపాత ఇనుప సామాను గో డౌన్లో భారీగా వ్యాప్తించిన మంట లు. గ్యాస్ సిలిండర్ల పేలి మంట ల్లోనుంచి భారీ శబ్దాలు రావడం తో భయభ్రాంతులకు గురైన పట్ట ణ ప్రజలు సంఘటనా స్థలానికి చేరుకుని మంటాలను అదుపుచేసిన పోలీసులు, ఫైర్ సిబ్బంది. ఈ ప్రమాదంలో సుమారు రూ.25 లక్షల వరకు ఆస్తి నష్టం జరిగిందని షాప్ యజమానూలు నర్సింగ్, బాల్ సింగ్ తెలిపారు. ప్రభుత్వం ఎలాగైనా సరే తమని ఆదుకోవాలని కోరారు.

సాగుతున్న వైసీపీ ఎన్నికల ప్రచారం

విశాలాంధ్ర -నంద్యాల : సంద్యాల పట్టణం 30వ వార్డులో వార్డు కౌన్సిలర్ పోలూరు లక్ష్మిదేవి, రామ చంద్రుడు ఆద్వర్యంలో కౌన్సిలర్ నాగిని రవిసింగారెడ్డి ఎన్నికల ప్ర చారంనిర్వహించారు.రానున్న ఎన్ని కల్లో వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి శిల్పా రవి, ఎంపీ పోచా బ్రహ్మానందరెడ్డి విజయానికి కృషిచేయాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వంలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించి ఫ్యాన్ గుర్తుపై తమ ఓటువేయాలని కోరారు.కార్యక్రమంలో కృష్ణ రెడ్డి, రామకృష్ణ, రవికుమార్ వైసీపీ కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

ఆర్థిక సహాయంచేసిన సర్పంచు

విశాలాంధ్ర-శిరివెళ్ల: మండల పరిధి లోని వెంకటా పురంలో షేక్ చిన్న మాబు ఇటీవల మృతి చెందిన సంఘటన విధితమే. బాధిత కుటుంబాన్ని ఎంఎల్‌ఏ గంగుల బిజేంద్రారెడ్డి ఆదేశాల మేరకు సర్పంచు ప్రసాదరెడ్డి పరామర్శించి అండగా ఉంటామని ఓదార్చారు. కుటుంబ యజమానిని కోల్పోయి తీరని దుఃఖంలో వేదనలో ఉన్న బాధిత కుటుంబానికి తక్షణ సహాయం కింద రూ.10 వేలు నగదును అంద జేశారు. ఆపదలో ఆదుకోవడం సాటి మనిషిని కి చేయూత ఇవ్వడం మానవ నైజం అని కందుల ప్రసాద్ రెడ్డి అభిప్రాయపడ్డారు.

నంద్యాలలో రోజురోజుకు తగ్గుతున్న వైసీపీ గ్రాఫ్

విశాలాంధ్ర-నంద్యాల : నంద్యాల వైసీపీ నాయ కులు రోజు రోజు పార్టీ నివీడి తెలుగుదేశం పార్టీ లో చేరడం జరుగుతుం ది. అదే తరుణంలో మా జీ వక్ఫ్ బోర్డు చైర్మన్ బెండకాయల ఇస్మా యిల్, అబ్దుల్ హమీద్, ఇషాక్, సలాం,కరీం బాషాతో పాటు భారీగా వైసీపీ నాయకులు నంద్యాల టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఎన్ఎండి ఫరూక్, టీడీపీ రాష్ట్ర కార్యదర్శులు రామచంద్రరావు, తులసి రెడ్డిల సమక్షంలో పార్టీలో చేరారు. వారికి పార్టీ కండువా వేసి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నంద్యాలలో వైసీపీకి ఎదురు దెబ్బ తగులు తుందన్నారు. టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న ఎన్ఎండి ఫరూక్, ఎంఎ గా పోటీ చేస్తున్న బైరెడ్డి శబరికి ఓట్లు వేసి భారీ మెజారిటీతో గెలిపించుకొని నంద్యాలను అభివృద్ధి చేసుకోవాలని కోరారు.కార్యక్రమంలో ఉప్పరి సురేష్, మిద్దె ఉసేని, జియా, ఉపరి సుబ్రహ్మణ్యం, ఇలియాస్ తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర-ఆత్మకూరు రూరల్ : శ్రీశైలం నియోజకవర్గం రిటర్నింగ్ అధికారి కార్యాలయం ఆత్మకూరు నందు మొత్తం నాలుగు నామినేషన్లు రావడం జరిగినది సదరు వివరాలు క్రింద పేర్కొనడమైనది.

1. సింగారెడ్డి శిల్పా చక్రపాణి రెడ్డి తండి చెన్నారెడ్డి యువజన శ్రామిక రైతు కాంగ్రెస్ పార్టీ - వైస్సార్సీపీ పార్టీ తరుపున నామినేషన్ దాఖలు చేయడం జరిగింది.
2. చింతా నాగేశ్వర రావు తండి పెద్ద సుబ్బారాయుడు జాతీయ చేతి వృత్తుల ఐక్య వేదిక తరుపున నామినేషన్ దాఖలు చేయడం జరిగింది.
3. బుడ్డా రాజశేఖర రెడ్డి తండి లేట్ వెంగల్ రెడ్డి తెలుగు దేశం పార్టీ - టిడిపి తరుపున నామినేషన్ దాఖలు చేయడం జరిగింది.
4. శ్రీమతి బుడ్డా శైలజ భర్త బుడ్డా రాజశేఖర రెడ్డి తెలుగు దేశం పార్టీ - టీడీపీ తరుపున నామినేషన్ దాఖలు చేయడం జరిగింది.

మొత్తం ఈరోజు నాలుగు నామినేషన్లు దాఖలు చేయడం జరిగింది.

రాష్ట్రాభివృద్ధి టీడీపీతోనే సాధ్యం-గౌరు వెంకట్ రెడ్డి

విశాలాంధ్ర - గడివేముల :రాష్ట్రం బాగుపడాలంటే అభివృద్ధిలో దూసుకు వెళ్లాలంటే రానున్న ఎన్నికల్లో టిడిపికి పట్టం కట్టాలని గురువారం నాడు గడివేముల మండలం బూజునూరు గ్రామంలో నందికొట్కూర్ టిడిపి ఇన్చార్జి గౌరు వెంకట్ రెడ్డి తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ పథకాలపై ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా బూజునూరుగ్రామములో సీనియర్ టిడిపి నాయకులు పంట రామచంద్రారెడ్డి, టిడిపి యువ నాయకుడు పంట దిలీప్ కుమార్ రెడ్డి తెలుగుదేశం పార్టీ, జనసేన, బిజెపి పార్టీ నాయకులు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా నందికొట్కూర్ టిడిపి ఇంచార్జ్ గౌరు వెంకటరెడ్డి మాట్లాడుతూ మహిళల ఆర్థిక అభివృద్ధికి పెద్దపీట వేసిందే టిడిపి ప్రభుత్వం అని అన్నారు. ఈసారి టిడిపి ప్రభుత్వం అధికారంలో రాగానే మహిళలకు పెద్దపీట వేస్తూ సూపర్ సిక్స్ పథకాలను అమలు చేస్తామని ఆడబిడ్డ నిధి కింద 18 సంవత్సరాలు దాటిన ప్రతి మహిళకు నెలకు 1500 రూపాయలు తల్లికి వందనం పథకం కింద ఇంట్లో ఎంతమంది పిల్లలు చదువుతుంటే అంతమందికి ఏడాదికి 15 వేల రూపాయలు ఖాతాలో జమ చేస్తామని దీపం పథకం కింద ప్రతి కుటుంబానికి ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇస్తామన్నారు అలాగే మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం సౌకర్యం కల్పిస్తామన్నారు ఇదే కాకుండా ప్రతి ఇంటికి కుళాయి ద్వారా సురక్షిత మంచినీటి సరఫరా అన్నదాత పథకం ద్వారా ప్రతి రైతుకు ఏడాదికి 20 వేల రూపాయల ఆర్థిక సహాయం యువకుల నిధి కింద నిరుద్యోగికి నెలకు 3000 రూపాయలు సహాయం బీసీలకు రక్షణ చట్టం అమలు చేస్తామన్నారు. వెలగమెన్ డెం పనులను పూర్తి చేస్తామన్నారు. గడివేములలో రహదారులు ఇరుక్కు ఉన్నందువలన బైపాస్ రోడ్డును ఏర్పాటు చేస్తామన్నారు. మే 13వ తేదీన జరిగే ఎన్నికలలో రెండు ఓట్లను సైకిల్ గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని రోడ్ షోలో ప్రజలను కోరారు.ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులుమాజీ జడ్పిటిసి సీతారాం రెడ్డి, వంగాల వెంకటేశ్వర్ రెడ్డి, వంగాల మురళీమోహన్ రెడ్డి, ఈశ్వర్ రెడ్డి, సుదర్శన్ రెడ్డి, ప్రకాష్ రెడ్డి, బాల రంగారెడ్డి, హర్షవర్ధన్,దుర్వేసి కృష్ణ యాదవ్, శ్రీనివాస యాదవ్,కత్తి శివారెడ్డి, దేశం నారాయణరెడ్డి, రాచమల్ల శ్రీనివాసులు, కంది శ్రీనివాసులు, నగరి వెంకటేశ్వర్లు, రమణారెడ్డి, మాజీ సర్పంచ్ జమాల్ బాషా,భూపాల్, తూమ్ బలేశ్వర్ రెడ్డి,ఐ టి డి పి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

సొంత గూటికి బుడగ జంగాలు

విశాలాంధ్ర -డోన్ : మండల పరిధిలోని దొరపల్లె గ్రామంలో బుడగ జంగాలకు సంబంధించిన 100 కుటుంబాలు సొంత గూటికి చేరుకున్నాయి. బుధవారం వైసీపీ నుండి టీడీపీలో సుజాతమ్మ ఆధ్వర్యంలో చేరారు. ఈ సందర్భంగా బుడగ జంగాల నాయకులు మాట్లాడుతూ ఎప్పుడు, ఏ ప్రభుత్వం చేయని విధంగా ఈ ప్రభుత్వంలో వైసీపీ యువ నేత చిరంజీవి ఆధ్వర్యంలో జరిగిందన్నారు. తాగు నీటికీ శాశ్విత పరిష్కారం,రోడ్లు, కమిటీ హాల్ నిర్మించాడన్నారు.మేమంతా కలిసి చిరంజీవితో కలిసి వైసీపీ పార్టీలోనే కొనసాగుతామని ముక్తకంఠంతో ప్రకటించారు. తెలుగుదేశం పార్టీ వారు భయభ్రాంతులకు అనేక ప్రలోభాలు కు గురిచేసి మా మనోభావాలకు విరుద్ధంగా బలవంతపు కండువాలకు కప్పడం జరిగిందన్నారు.బుగ్గన రాజారెడ్డి చేసిన అభివృద్ధి గురించి చర్చించుకుని ఇటువంటి నాయకుని ఎన్నుకుంటే ఊరు అభివృద్ధి చెందుతుందని తీర్మానించుకొని ఇప్పటినుండి మేము బుగ్గన, యువ నేత చిరంజీవి వెంటనే నడుస్తామని పేర్కొన్నారు.

22న జిల్లా సాఫ్ట్ టెన్నిస్ జట్ల ఎంపికలు

విశాలాంధ్ర-కర్నూల్ ఎడ్యుకేషన్ : జిల్లా సాఫ్ట్ టెన్నిస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈనెల 22వ తేదీ జిల్లా సీనియర్స్ సాఫ్ట్ టెన్నిస్ జట్ల ఎంపికలు స్థానిక కర్నూల్ క్లబ్ టెన్నిస్ కోర్ట్స్‌లో నిర్వహిస్తున్నట్లు జిల్లా సంఘ కార్యదర్శి నవీన్ కుమార్ తెలిపారు.ఎంపికైన జట్లు ఏప్రిల్ 29 నుండి 30వరకు కర్నూలులో జరుగనున్న రాష్ట్ర స్థాయి సీనియర్స్ సాఫ్ట్ టెన్నిస్ ఛాంపియన్షిప్ మరియు రాష్ట్ర జట్ల ఎంపికల్లో పాల్గొంటాయన్నారు. ఆసక్తి గల క్రీడాకారులు 22వ తేదీ ఉదయం 9 గంటలకు జన్మదిన ధృవికరణ పత్రం, ఆధార్ కార్డ్ జిరాక్స్ కాపీతో పాటు నాలుగు పాస్ పోర్ట్‌సైజ్ ఫొటోలతో హాజరు కావాలని పేర్కొన్నారు. పూర్తి వివరాలకు 96425 87333 లో సంప్రదించగలరు.

వడదెబ్బతో ఉపాధిహామీ కూలి మృతి

విశాలాంధ్ర-పాములపాడు : ఉపాధి కూలికి పనికి వెళ్లి వడదెబ్బతో వ్యక్తి మృతి సంఘటన మండలంలోని జూటూరులో చోటుచేసుకుంది కుటుంబ సభ్యుల వివరాల మేరకు గ్రామానికి చెందిన దేవర. సవారయ్యగౌడ్ గురువారం ఉదయం ఉపాధి హామీ పనికి వెళ్లి 10 గంటల సమయాన వడదెబ్బ కారణంగా అస్వస్థతకు గురికాగా, కుటుంబ సభ్యులు హుటాహుటిన ఆత్మకూరు ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకుని వెళ్లే సమయంలో, మార్గమధ్యలో కోలుకోలేక మృతి చెందడం జరిగింది. దీంతో కుటుంబ యజమానిపతి మృతి చెందడంతో దుఃఖ సహకారంలో మునిగారు. ఆయన కుటుంబానికి ప్రభుత్వం, ఎన్‌ఆర్ఇజిఎస్ అధికారులు స్పందించి అన్ని విధాలుగా తమ కుటుంబాన్ని ఆదుకోవాలని మృతిని భార్య దేవర.లక్ష్మీదేవి, మరియు బిసి ఐక్య సంఘం అధ్యక్షుడు గట్టు.శంకర్ గౌడ్ ప్రభుత్వాన్ని కోరారు.

కష్టపడే వారికి పట్టం కట్టండి-ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి

విశాలాంధ్ర-కోవెలకుంట్ల: మండలపరిధిలోని వెలుగుటూరులో గురువారం ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా కాటసాని మాట్లాడుతూ జగనన్న ముఖ్యమంత్రి అయిన వెంటనే పార్టీలకు కులాలకు మతాలకు అతీతంగా అర్హులైన ప్రతి పేదవానికి ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందించడం జరిగిందని మళ్లీ ఎవరి ప్రమేయం లేకుండా అర్హులైన ప్రతి లబ్ధిదారునికి సంక్షేమ ఫలాలు అందాలంటే ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి మనమంతా మళ్లీ ముఖ్యమంత్రిగా చేసుకోవాలని మే 13వ తేదీన జరగబోయే పోలింగ్ రోజున బనగానపల్లె వైయస్సార్ పార్టీ అభ్యర్థి కాటసాని రామిరెడ్డి నంద్యాల పార్లమెంటు అభ్యర్థి పోచ బ్రహ్మానంద రెడ్డి ఫ్యాను గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించి నియోజకవర్గ అభివృద్ధికి తోడ్పాటు అందించండి అని కోరారు. జిల్లా పరిషత్ చైర్మన్ పాపిరెడ్డి, ఏపీ ఇరిగేషన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ గిరిజా రెడ్డి, మాజీ సర్పంచ్ వాసగిరి కృష్ణమూర్తి వైయస్సార్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఇంటింటి ఎన్నికల ప్రచారంలో దూసుకుపోతున్న వైసీపీ నేతలు

విశాలాంధ్ర - పెద్దకడబూరు : పెద్దకడబూరు మండలంలో వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి బాలనాగిరెడ్డి తరుపున వైసీపీ నేతలు ఇంటింటి ఎన్నికల ప్రచారంలో దూసుకుపోతున్నారు. గురువారం మండల పరిధిలోని హనుమాపురం, రాగిమాన్ దొడ్డి గ్రామాలలో గ్రామ సర్పంచులు పూజారి ఇందిర, చంద్రకళ, వైసీపీ నేతలు పూజారి ఈరన్న, యంకప్పస్వామిల ఆధ్వర్యంలో వైసీపీ నేతలు ఇంటింటి ఎన్నికల ప్రచారం కోసం చేశారు. సంక్షేమ పథకాల ప్రధాత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి వచ్చే ఎన్నికల్లో మళ్లీ పట్టం కట్టాలని వైసీపీ యువజన విభాగం రాష్ట్ర నాయకులు ప్రదీప్ రెడ్డి, వైసీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి పురుషోత్తం రెడ్డి, వైసీపీ మండల కన్వీనర్ రామ్మోహన్ రెడ్డి, రోడ్డు అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ చంద్రశేఖర్ రెడ్డి, సచివాలయ జేసీసీ కన్వీనర్ రవిచంద్రారెడ్డి, మాజీ ఎంపీపీ రఘురామ్, వైసీపీ నేతలు కేజీ శివన్న, గజేంద్రరెడ్డి, శివరామిరెడ్డి, ముక్కరన్న, అర్లప్ప, రమేష్, కోతి పెద్దయ్య ప్రతి ఇంటికి వెళ్లి ప్రజలకు సూచించారు. గత ఐదేళ్లలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అమలు చేసిన సంక్షేమ పథకాలు గురించి ప్రజలకు వివరించి, మీ కుటుంబానికి వైసీపీ ప్రభుత్వం ద్వారా మంచి జరిగి ఉంటే జగన్ ను మళ్లీ ముఖ్యమంత్రిగా ఆశీర్వదించాలని కోరారు. అవ్వాతాతలు, వితంతువులు, వికలాంగులకు ప్రతి నెల ఒకటో తారీఖున తెల్లవారుజామున ఇంటి వద్ద తలుపు తట్టి పింఛన్ అందజేయాలంటే వైసీపీకి ఓటు వేయాలని తెలిపారు. గ్రామాలలో ప్రజల వద్దకే పాలన అందాలంటే ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి మళ్లీ పట్టం కట్టాలని సూచించారు. ప్రతి పేదవాడి కళ్లలో ఆనందం నిండాలంటే మంత్రాలయం నుండి నాల్గోసారి ఎమ్మెల్యేగా బాలనాగిరెడ్డిని దీవించాలని కోరారు. ఎవరికి ఏ కష్టమొచ్చినా నేనున్నానంటూ అండగా నిలిచే రాంపురం రెడ్డి సోదరులకు ప్రతి ఒక్కరూ వచ్చే ఎన్నికల్లో అండగా నిలవాలని విజ్ఞప్తి చేశారు. టీడీపీ అధినేత చంద్రబాబు మోసపు మాటలు నమ్మి మోసపోవద్దని హితవు పలికారు. టీడీపీకి ఓటు వేస్తే 2014 గ్రాఫిక్ పాలన మళ్లీ మొదలవుతుందని ఎద్దేవా చేశారు. టీడీపీ నేతల మాయ మాటలు నమ్మి ఓటు వేస్తే మళ్లీ జన్మభూమి కమిటీలు మిమ్ములను దోచుకుంటున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు విజేయేంద్రరెడ్డి, జాము అంజినయ్య, ప్రసాద్, సుధాకర్, బాలు, బారుసబ్బు అనిల్, రమేష్, శేషప్ప, రామకృష్ణ, మునిస్వామి తదితరులు పాల్గొన్నారు.

అభ్యర్థులు ఖర్చు పెట్టే ఎన్నికల వ్యయాన్ని జాగ్రత్తగా లెక్క కట్టండి- ఎన్నికల వ్యయ పరిశీలకులు

విశాలాంధ్ర-నంద్యాల:పార్లమెంట్, అసెంబ్లీ నియోజకవర్గ ఎన్నికల్లో పార్టీలు, పోటీ చేసే అభ్యర్థులు ఖర్చు పెట్టే ఎన్నికల వ్యయాన్ని భారత ఎన్నికల సంఘం సూచించిన మార్గదర్శకాల మేరకు నమోదు చేయాలని పార్లమెంట్ నియోజకవర్గ ఎన్నికల వ్యయ పరిశీలకులు ఎస్.మణికందన్, ఆళ్లగడ్డ, బనగానపల్లె, డోన్ అసెంబ్లీ నియోజకవర్గాల ఎన్నికల వ్యయపరిశీలకులు కిరణ్ తొట్టుపురం అశోకన్,శ్రీశైలం, నందికొట్కూర్, నంద్యాల అసెంబ్లీ నియోజక వర్గాల ఎన్నికల వ్యయ పరిశీలకులు టికారాం మీనాలు ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో నంద్యాల పార్లమెంట్, ఆరు అసెంబ్లీ నియోజకవర్గాల సహాయ ఎన్నికల, సహాయ వ్యయ పరిశీలకులతో ఏర్పాటు చేసిన సమావేశం వారు పాల్గొన్నారు. కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారి డా. కె. శ్రీనివాసులు, జాయింట్ కలెక్టర్ టి. రాహుల్ కుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పార్లమెంట్, అసెంబ్లీ నియోజకవర్గాల ఎన్నికల పరిశీలకులు మాట్లాడుతూ ఎన్నికల్లో పార్టీలు, పోటీ చేసే అభ్యర్థులు ఖర్చు పెట్టే ఎన్నికల వ్యయాన్ని పరిశీలించి నమోదు చేసేందుకు సహాయ వ్యయ పరిశీలకులు చురుకుగా, సమర్ధవంతంగా విధులు నిర్వహించాలన్నారు. వ్యయ నిర్వహణ రిజిస్టర్లు పక్కాగా నిర్వహించుటకు పక్కా ప్రణాళిక రూపొందించుకుని రోజువారి నివేదికలు సిద్ధం చేసుకోవాలన్నారు. అభ్యర్థుల ఖర్చు వ్యయ నిర్వహణ అకౌంటింగ్ టీమ్ ప్రతిరోజు చూడాల్సిన బాధ్యత ఉంటుందన్నారు. అంతకు ముందు జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల సంఘం నిర్దేశించిన షెడ్యూల్ ప్రకారం సార్వత్రిక ఎన్నికల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేస్తున్నామన్నారు. జిల్లా నైసర్గిక స్వరూపం, నంద్యాల పార్లమెంటు, ఆరు అసెంబ్లీ నియోజక వర్గాల ఓటర్ల జాబితా, పోలింగ్ స్టేషన్లు, సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలు, నామినేషన్ల ప్రక్రియ తదితర అంశాలన్నింటిపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ఎన్నికల వ్యయ పరిశీలకులకు వివరించారు. ఇప్పటివరకు 4.73 కోట్ల విలువైన నగదు, లిక్కర్, ఇతర వస్తువుల సీజ్ చేశామన్నారు.